నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 11-02-2026 పేజీలు : 21





# విశాఖ మెట్రోకు గ్రీన్ సిగ్నల్

3వ పేజీలో

## ప్రమాదాల నివారణ వద్దు చలానాలే ముద్దు



2వ పేజీలో

## హాల్‌మార్క్ అక్రమాలు




- విశాఖ వన్ టౌన్ ప్రాంతంలో బిఐఎస్ అధికారుల తనిఖీలు
- హాల్ మార్కింగ్ మిషన్లను పరిశీలించిన అధికారులు
- లైసెన్స్ ముగిసిన నకిలీ హాల్ మార్క్ తో మోసాలు
- నకిలీ ముద్రలతో ప్రజలకు శఠగోపం

2వ పేజీలో

## అమాయకులకు సైబర్ శఠగోపం!



- విదేశాల్లో భారీ జీతం జాబ్ పేరుతో సైబర్ మోసం
- చైనా సైబర్ మోసాల వలలోకి నిరుద్యోగులు
- కేటుగాళ్ళ పై సైబర్ క్రైం పోలీసుల పంజా
- కృష్ణ జిల్లా ఏజెంట్ అరెస్ట్ చేసిన పోలీసులు
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సీపీ విజ్ఞప్తి

3వ పేజీలో

## గాజువాక జోన్ అభివృద్ధికి మరింత కృషి

- గాజువాక జోనల్ సమీక్షలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



6వ పేజీలో

# బంగారు ఆభరణాలలో హాల్‌మార్క్ పేరుతో అక్రమాలు..!

**● విశాఖ వన్ టౌన్ ప్రాంతంలో బిఐఎస్ అధికారుల తనిఖీలు ● హాల్ మార్కింగ్ మిషన్లను పరిశీలించిన అధికారులు ● లైసెన్స్ ముగిసిన నకిలీ హాల్ మార్క్ తో మోసాలు ● నకిలీ ముద్రలతో ప్రజలకు శఠగోపం ● గుట్టు గా కొనసాగింపు ● కేసు నమోదు?**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

బంగారు ఆభరణాల విక్రయాలకు అడ్రస్ గా నిలిచే విశాఖలోని వన్ టౌన్ ప్రాంతంలో ఇటీవల కాలంలో పలు అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. ఇది ఈ ఒక్క ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా.. జిల్లా అంతటా పలు షాపుల్లో అక్రమాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధర పెరిగినా ప్రజలకు బంగారంపై మోజు తగ్గడం లేదు. రోజురోజుకూ అమ్మకాలు పెరుగుతూనే ఉండటంతో బంగారానికి ఉన్న డిమాండ్ ను కొందరు వ్యాపారులు క్యాష్ చేసుకుంటున్నా రు. ప్రజల్ని అమాయకులను చేసి బురిడీ కొట్టిస్తున్నారు. నాలుగు మంచి మాటలు చెప్పి బుట్టలోకి లాగేస్తున్నారు. ఈ క్రమంలో జరుగుతున్న మోసాల్లో బయటికొచ్చినవి కొన్నే. వెలుగులోకి రానివెన్నో. అలాగని అందరూ అలాంటి వారు కాదు. కొందరు నిజాయితీగా వ్యాపారం చేసి, వినియోగదారుల మన్ననలు, నమ్మకం పొందుతున్నారు. ప్రత్యేకంగా తయారు చేసిన లేజర్ మిషనరీతో నకిలీ హాల్మార్క్ వేసి బంగారం విక్రయిస్తున్నారు. ఆ నకిలీ హాల్మార్క్ బయటపడకుండా ఉండేందుకు నెట్లో ఉన్న వేరే వారి హెచ్ఐయూఐడీ నంబర్లు వేస్తున్నారు. సాధారణంగా హెచ్ఐయూడీ నెంబర్ ను గూగుల్ సెర్చ్ చేస్తే మొత్తం వివరాలన్నీ వచ్చేస్తాయి. ఆ రకంగా వెలుగు చూడకూడదని వేరే వారి హెచ్ఐఐయూడీ నంబర్ను ఉపయోగించి సొంతంగా ఏర్పాటు చేసుకున్న మిషన్తో హాల్మార్క్ వేసి వ్యాపారం సాగించేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న మంగళవారం వన్ టౌన్ ప్రాంతంలో కురుపాం మార్కెట్లో గల నగల షాపుల




పై బిఐఎస్ అధికారులు ఆకస్మిక తనిఖీలతో అక్రమ వ్యాపారం గుట్టురటయింది. వాస్తవంగా ఈ రకమైన మోసం జిల్లాలో చాలాచోట్ల జరుగుతోందని సమాచారం. ఆకస్మిక తనిఖీల్లో అక్కడ బండారం బయటపడింది. ఇక్కడ ఒక షాపులో బంగారం హాల్ మార్క్ లో అక్రమాలను బిఐఎస్ అధికారులు గుర్తించారు. లైసెన్స్ గడువు ముగిసి ఏడాదిన్నర గడిచిపోయిన హాల్ మార్క్ చేస్తున్నట్టు అనుమానం రావడంతోనే ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సెంటర్ నుంచే నగరంలోని వివిధ జ్యువెలరీ షాపులకు హాల్ మార్క్ గోల్డ్ వెళ్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో అధికారులు ఈ షాపులో ఉన్న హాల్ మార్కింగ్ మెషిన్స్ ను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగింది. బంగారం కొనుగోళ్లలో నాణ్యత నిర్ధారించే హాల్ మార్క్ అక్రమాలకు పాల్పడుతున్న సెంటర్ పై పక్క ఆధారాలతో అధికారులు గంటల తరబడి తనిఖీలు చేసారు. లైసెన్స్ ముగిసిన ఏడాదిన్నర తర్వాత కూడా హెచ్ యు ఐ డి నెంబర్ లేకుండా హాల్ మార్క్ ప్రింట్ చేస్తున్న వన్ టౌన్ హాల్ మార్క్ సెంటర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. లేజర్ మిషన్ సహకారంతో నకిలీ హాల్ మార్క్ చేసి కొనుగోలు దారులను మోసం చేస్తున్నట్టుగా నిర్ధారణకు వచ్చారు.

### బంగారు ఆభరణాలలో హాల్‌మార్క్ పేరుతో అక్రమాలు..

నకిలీ బిఐఎస్ లోగోలు, తక్కువ నాణ్యత గల బంగారానికి నకిలీ గుర్తులు వేయడం, హెచ్ యు ఐ డి నంబర్‌లను తప్పుగా చూపించడం వంటివి జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. సర్టిఫైడ్ జ్యువెలర్స్ నుండి మాత్రమే కొనుగోలు చేయడం ద్వారా మోసాలను నివారించవచ్చు కానీ కొందరు వినియోగదారులు వ్యాపారుల మాయమాటలకు మోసపోతున్నారు. అసలు లోగోలా కనిపించేలా నకిలీ గుర్తులను ఆభరణాలపై ముద్రించడం. హాల్‌మార్క్ గుర్తులు సరిగ్గా కనిపించకుండా, మసకగా లేదా అసమానంగా ఉండటం. హాల్‌మార్క్ గుర్తు పైన ఉన్న 6 అంకెల హెచ్ యు ఐ డి నంబర్ బి ఐ ఎస్ కేర్ యాప్ లో ధృవీకరించినప్పుడు దొరకకపోవడం లేదా తప్పుగా ఉండటం జరుగుతుంది. 22 క్యారెట్ (916) అని చెప్పి, తక్కువ క్యారెట్ల బంగారాన్ని విక్రయించడం. నగరంలో కొందరు బంగారు వ్యాపారులు ఈ విధంగానే ప్రజలను మోసగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### దొంగ బంగారం ఆరోపణలు..?

ఇప్పటికే దొంగతనం బంగారం, నాణ్యత తక్కువ ఉన్న ఆభరణాలు, ట్యాక్స్ చెల్లించని బంగారం విక్రయిస్తుంటారని, ఈ ప్రాంతంలో బంగారం విక్రయించే వ్యాపారులపై ప్రచారం ఉంది. గతంలో దొంగ బంగారాన్ని పోలీసులు రికవరీ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి వచ్చి కూడా ఇక్కడ రికవరీ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. 24 క్యారెట్ అని 22 క్యారెట్, 22 క్యారెట్ పేరిట 18 క్యారెట్ బంగారం ఇస్తున్నారన్న వాదనలు ఉన్నాయి. బిల్లులపై స్పష్టంగా రాయడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు బిఐఎస్ అధికారులకు అందిన పక్కా సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది.

# ప్రమాదాల నివారణ వద్దు - చలానాలే ముద్దు..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలతో జనం బెంబేలెత్తుతున్నారు. రోజుకోక ప్రమాదం జరుగుతూ జరుగుతూ ఉండటంతో అటు పాదచారులు, ఇటు వాహనదారులు రోడ్లమీదకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇటు నుంచి ఏ ప్రమాదం ముంచుకు వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ట్రాఫిక్ పోలీసుల తీరు వల్ల జరుగుతున్న ప్రమాదాలతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చలానాలు, ఫోటోలు తీయడం పై ఉన్న శ్రద్ధ ప్రమాదాల నివారణపై, ట్రాఫిక్ నియంత్రణపై లేకపోవడం పట్ల వాహనదారులు మండిపడుతున్నారు. ఇదేనా పోలీసుల తీరు అంటూ బహిరంగంగా ధ్వజమెత్తుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విశాఖలో ప్రమాదాల సంఖ్య అంతకంతకు పెరుగుతూ వస్తుంది. పోలీసులు ఎక్కువగా వైన్ షాపులకు సమీపంలో కాపు కాయడం అతివేగంగా వస్తున్నారంటూ చలానాలు వేయడం, మద్యం సేవించి వస్తున్నారంటూ ఫోటోలు తీయడం, రూల్స్ కు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్నారంటూ బెదిరించడం జరుగుతోంది. ఒక ట్రాఫిక్ ఎస్ఐ లేకుండా ట్రాఫిక్ పోలీసులు ఎవరూ కూడా వాహనాలను రోడ్డుకు అడ్డంగా ఆపి వారిని ఇబ్బంది పెట్టే అవకాశం లేదు. దీనిపై కోర్టు కూడా స్పష్టమైన ఆదేశాలు చిన్నప్పటికి కూడా చివరకు హోంగార్డు సైతం వాహనదారులను ఆపి వారి బండి తాళాలను బలవంతంగా తీసుకోవడం జరుగుతుంది. అసలు ఇలా కానిస్టేబుల్ కానీ లేదా హోమ్ గార్డ్ కానీ చేయాల్సిన అవసరం లేదు. రూల్స్ ఉన్నప్పటికీ కూడా ట్రాఫిక్ పోలీసులు ఎవరు కూడా పాటించరు. ట్రాఫిక్ నిబంధనలు పాటించటం లేదని వాహనదారులను మాత్రం ఆడిపోసుకోవడం అలవాటైపోయింది. ద్విచక్ర వాహనదారులను, ఆటోలను ఎక్కువగా ట్రాఫిక్ పోలీసులు ఆపివేయడం జరుగుతోంది. కానీ విశాఖ నగరంలో ఇటీవల ఎక్కువగా కారులు రోడ్డుపై తిరుగుతున్నాయి. ఏ ఒక్క కారును కూడా ట్రాఫిక్ పోలీసులు ఆపిన దాఖలాలు కనిపించడం లేదు. అయితే ఇదిలా ఉండగా కొన్నిచోట్ల రోడ్లు సరిగా లేవు. రోడ్ల పరిస్థితి బాగోక పోవడం వల్ల వాహనాలు మరమ్మత్తులకు గురవుతున్నాయి. దీంతో వాటే రిపేరు కోసం పెద్ద మొత్తంలో వాహనదారులు ఖర్చు పెట్టవలసి వస్తుంది. రహదారుల కోసం పోలీసులు పట్టించుకోరు, అది మాకు సంబంధం లేదు అంటారు. అలాంటి రోడ్లపై వచ్చిన వాహనాలు ప్రమాదాలు గురై ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహించాలి అంటూ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ముందు రోడ్లను బాగు చేయండి ఆ తర్వాతే ట్రాఫిక్ నిబంధనలు అని మాట్లాడండి అంటూ ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా ప్రాంతాలలో కొత్తగా రోడ్లు వేయడం అలాగే రోడ్ల



మరమ్మతులు చేయడం జరిగింది కానీ కొన్ని ప్రాంతాలలో ఇంకా పరిస్థితి మారలేదు. చాలాచోట్ల గుంతల రోడ్లు కనిపిస్తున్నాయి. దీనిపైన వాహనదారులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసుల తీరుపై మండిపడుతున్నారు.

### ఆందోళన కలిగిస్తున్న రోడ్డు ప్రమాదాలు..

విశాఖలో వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2025లో 1,000కి పైగా ప్రమాదాల్లో 349 మంది మరణించగా, ఎం హెచ్-16ఆనందపురం-అనకాపల్లి, బి ఆర్ టి ఎస్ రోడ్లపైనే అత్యధిక మరణాలు నమోదయ్యాయి. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, అజాగ్రత్తగా ఓవర్టేకింగ్ చేయడం వంటి కారణాలతో ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారు. అనకాపల్లి-ఆనందపుర, పోర్టు రోడ్డు (కాన్వెంట్ జంక్షన్-షీలానగర్), బి ఆర్ టి ఎస్ రోడ్లు, రుషికొండ, మధురవాడ, కొమ్మాది వంటి ప్రాంతాలకు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. 90 శాతం ప్రమాదాల్లో ద్విచక్ర వాహనాలే ఉంటున్నాయి. ఈ జనవరి, ఫిబ్రవరి నెలలో కూడా వరుస ప్రమాదాలు జరుగుతూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

### మా టార్గెట్ పూర్తి చేయాలి..

ట్రాఫిక్ పోలీసులకు అధికారులు టార్గెట్ విధిస్తున్నారు. దీంతో వారు టార్గెట్ సాధించేందుకు ఫొటోలు తీసి చలానాలు విధిస్తున్నారు. ఈ క్రమంలో అక్షర దోషాలు వెలుగు చూస్తున్నాయి. దీంతో తప్పు చేయకున్నా కొందరికి చలానాలు చేతికందుతున్నాయి. కొన్ని వందల ఫొటోలు తీయాల్సి రావడంతో అప్పుడప్పుడు ఇలాంటి తప్పులు జరుగుతుండవచ్చునని అధికారులు అంటున్నారు. రోజుకి 100 ఫోటోలు తీయాలని ఖచ్చితమైన అధికారుల ఆదేశం పాటించక పోతే మెమో లు ఇస్తారనే బహిరంగంగా కానిస్టేబుల్స్ ఆరోపిస్తున్నారు.

### డబ్బులు తీసుకుని వదిలేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది..?

అవినీతికి ఎక్కువగా ఆస్కారం ఉండే ట్రాఫిక్ వింగ్ ను పూర్తిగా క్యాష్ లెస్ విధానంలోకి మార్చారు. చలానా చెల్లింపుల దగ్గరి నుంచి డ్రంకెన్ డ్రైవ్ కేసుల వరకు అన్నీ ఆన్ లైన్ లోనే అప్ లోడ్ చేస్తున్నారు. ఇలాంటి క్యాష్ లెస్ విధానంలో కూడా ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు ఫైన్ వేయకుండా వాహనదారుల నుంచి డబ్బులు తీసుకుని వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ట్రాఫిక్ ఎన్ ఫోర్స్ మెంట్ లో స్పాట్ చలానాలు విధించడం కాకుండా వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ వాహనదారునికి ఆన్ లైన్ క్యాష్ లెస్ చలానా విధించాలి. కానీ అందుకు విరుద్ధంగా స్పాట్ చలానా పేరుతో వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. నిర్దేశించిన సమయాల్లో కాకుండా ప్రధాన కూడళ్లలో ఇష్టానుసారంగా వెహికల్ చెకింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

### వేలల్లో చలానాలు..

ఒక్కో వాహనానికి వేలల్లో చలానాలు వేస్తూ సామాన్యుని నడ్డి విరుస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు చలానాల పేరిట దోపిడీ చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ ని నియంత్రించడం మానేసి అదే పనిగా సెల్ పట్టుకుని వాహనాలకు ఫోటోలు తీసున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చివరికి సీఐ స్థాయి అధికారి కూడా సెల్ ఫోన్ పట్టుకుని రోడ్డు పైకి వచ్చి ఫోటోలు తీయడం జరుగుతుంది. మరోపక్క ప్రమాదాలు జరుగుతుంటే వాటి కంటే చలానాలే ముఖ్యమనే ధోరణి ప్రదర్శిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనికి తోడు రోడ్డుకు అడ్డంగా ఎక్కడికక్కడ స్టాఫర్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరిగేందుకు కారణం అవుతున్నారని, అలాగే ఈ స్టాఫర్స్ వలన కొన్ని చోట్ల విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని అంటున్నారు.

# ప్రచారంలో నిబద్ధతే పదోన్నతికి బాట..

- సమాచార వ్యవస్థ పటిష్టతలో కీలక పాత్ర
- డివిజనల్ పీఆర్వోలుగా ఇద్దరకి పదోన్నతలు
- శ్రీనివాసరావు, ఏవీఎస్ వెంకటరావుల

**సేవలకు ఘన సత్కారం**

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

సమాచార పౌర సంబంధాల శాఖలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం, ప్రజలతో సమర్థ అనుసంధానం, మీడియాతో సుస్థిర సమన్వయం ద్వారా శాఖకు విశేష ప్రతిష్ట తెచ్చిన ఏపీఆర్వోలు శ్రీనివాసరావు, ఏవీఎస్ వెంకటరావులు డివిజనల్ పీఆర్వోలుగా పదోన్నతి పొందడం శాఖకే గర్వకారణంగా మారింది. ప్రజాసేవలో నిబద్ధత, బాధ్యతాయుత సమాచార వ్యవస్థ నిర్మాణంలో వారు అందించిన సేవలు ప్రశంసనీయమని శాఖ ఉప సంచాలకులు కె. సదారావు స్పష్టం చేశారు. పదోన్నతి సందర్భంగా మంగళవారం విశాఖలో స్థానిక సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో వీరిద్దరికీ ఆత్మీయ సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాపికలు అందజేసి, దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజల వరకు స్పష్టంగా చేరేలా సమాచారాన్ని సమయపాలనతో, నిశితంగా అందించడంలో శ్రీనివాసరావు, వెంకటరావులు కీలక పాత్ర పోషించారని కె. సదారావు తెలిపారు. మీడియాతో సమన్వయాన్ని పటిష్టం చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని పొందడంలో వారి పాత్ర అనన్యసాధ్యమన్నారు. పదోన్నతితో వచ్చిన కొత్త బాధ్యతల్లోనూ ఇదే స్థాయి నిబద్ధత, సామర్థ్యాన్ని కొనసాగిస్తూ శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఉత్తమ పనితీరు ద్వారా ప్రజాప్రశంసలతో పాటు శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని సూచించారు. పదోన్నతి నేపథ్యంలో శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లాకు, ఏవీఎస్ వెంకటరావు అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీపై వెళ్తున్నట్లు తెలిపారు. కొత్త జిల్లాల్లోనూ వారి అనుభవం ప్రజాసేవకు మరింత ఉపయోగ పడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏఐఈ రామకృష్ణ, పీఆర్వో కిశోర్, సీనియర్ అసిస్టెంట్ లావణ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని పదోన్నతి పొందిన ఇద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు.



# అభివృద్ధి ఇష్టం లేకే ఆటంకాలు సృష్టిస్తున్నారు

## డి సి ఎం ఎస్ చైర్మన్ గొంప కృష్ణ



**శృంగవరపు కోట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఈ ప్రాంతం అభివృద్ధి ఇష్టం లేకే అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తున్నారని డి సి ఎం ఎస్ చైర్మన్ గొంప కృష్ణ ఆరోపించారు. మండలంలోని ముసిడి పల్లి వద్దగల జిందాల్ కార్యాలయం ఆవరణములో జిందాల్ కంపెనీకి భూములు ఇచ్చిన గిరిజనులతో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు 151 నుండి 11 కి తగ్గించారని దీంతో ప్రజలలో వారి స్థానం ఏంటో అర్థం చేసుకొని ప్రజలకు మేలు చేసే విధంగా మెలగాలని.

జిందాల్ భూములలో ఎం ఎస్ ఎం ఈ పార్కు నిర్మాణానికి గత ప్రభుత్వంలోనే జీవో తీసుకొచ్చారని జిందాల్ కి భూములు ఇవ్వడానికి మా కృషి అని చెప్పుకుంటున్న కొంతమంది పెద్ద మనుషులు నేడు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే ఆటంకపరచాలని చూస్తున్నారని కూటమి ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఈ ప్రాంతానికి 30 వేల ఉద్యోగాలు కల్పించాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ని రద్దు చేయకుండా కొనసాగించాలని చూస్తుంటే గిరిజనులకు లేనిపోని మాటలు చెప్పి అపోహలు సృష్టిస్తున్నారని ఎటువంటి అపోహల నమ్మొద్దని త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్కు నిర్మాణానికి పునాదిరాయి వేస్తారని అన్నారు. నిజంగా ఎవరైనా పరిహారం అందని బాధితులు ఉంటే సంప్రదిస్తే వెంటనే వారికి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మహంతిపురం పిఎసఎస్ చైర్మన్ శ్రీను, బిజెపి నాయకులు సిహెచ్ ఆర్ కే ప్రసాద్, రామకోటి, గిరిజన నాయకురాలు కాకి దేవుడమ్మ, భారతి, రామసత్యం, మంగరాజు రామకృష్ణ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు జిందాల్ భూములిచ్చిన గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మెట్రోకు 'కేంద్ర' గ్రీన్ సిగ్నల్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** సాగర నగరం విశాఖపట్నం రవాణా ముఖచిత్రాన్ని మార్చేసే 'మెట్రో రైల్' ప్రాజెక్టుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ జరిపిన భేటీలో ఈ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. దాదాపు రూ.11,498 కోట్ల అంచనా వ్యయంతో రెండు దశల్లో ఈ భారీ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త 'డబుల్ డెక్కర్' విధానాన్ని ఎంచుకుంది. విడివిడిగా ఫ్లై ఓవర్లు, మెట్రో కారిడార్లు నిర్మిస్తే భూసేకరణ వ్యయం పెరుగుతుంది. అందుకే ఒకే వరుసలో కింద ఫ్లై ఓవర్, దానిపై మెట్రో కారిడార్ వచ్చేలా కొత్త డీపీఆర్ సిద్ధం చేశారు. నిర్మాణ పనులు సమాంతరంగా సాగడం వల్ల నిర్ణీత గడువులోగా ప్రాజెక్టు పూర్తవుతుందని నిపుణులు భావిస్తున్నారు.

### తొలి దశలో 46 కిలోమీటర్లు.. 42 స్టేషన్లు!

140.13 కి.మీ ప్రాజెక్టులో తొలి దశలో 46.23 కి.మీ మేర నిర్మాణం జరుగుతుంది. ఇందులో 20.16 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు రానున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రూ. 11,498 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. తొలి దశలో మూడు ప్రధాన కారిడార్ల ద్వారా నగరంలోని కీలక ప్రాంతాలను అనుసంధానించనున్నారు. 46.23 కిలోమీటర్ల మేర సాగే ఈ మార్గంలో 42 అత్యాధునిక మెట్రో స్టేషన్లు రాబోతున్నాయి. కేవలం మూడేళ్ల కాలపరిమితిలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం పక్కా ప్రణాళిక సిద్ధం చేసింది.

### మూడు కారిడార్లలో నిర్మాణం

తొలి దశలో మూడు కారిడార్లలో మెట్రోను అందుబాటులోకి తీసుకురానున్నారు. కారిడార్-1ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మది జంక్షన్ (34.4 కిలో మీటర్లు) వరకు ఉంటుంది. వీటి మధ్య ప్రధాన స్టేషన్లుగా గాజువాక, ఎన్ఏడీ జంక్షన్, ఎయిర్‌పోర్ట్, ఎంవీపీ కాలనీ, ఎండాడ, మధురవాడ ఉండనున్నాయి. అలాగే కారిడార్-2లో గురుద్వారా-పాత పోస్టాఫీస్ (5.07 కిలో మీటర్లు) మధ్య రానుంది. వీటి మధ్య ద్వారకానగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, డాబాగార్డెన్స్, పూర్ణామార్కెట్ ప్రధాన స్టేషన్లు రానున్నాయి. కారిడార్--3 కింద తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేరు (6.75 కిలో మీటర్లు) మధ్య అభివద్ధి చేయనున్నాయి. వీటి మధ్య ఆర్టీసీ కాంప్లెక్స్, సిరిపురం, ఆంధ్రా యూనివర్సిటీ, ఆర్కే బీచ్ స్టేషన్లు రానున్నాయి. రెండో దశలో కారిడార్-4 కింద కొమ్మాది నుంచి ప్రారంభమై మారికవలస, గంభీరం, తగరపువలస, భోగాపురం వరకు (8 కిలోమీటర్లు) అభివద్ధి చేయనున్నారు. విశాఖపట్నం మెట్రోను పూర్తిగా పర్యావరణ అనుకూలంగా ఉండేలా అభివద్ధి చేస్తున్నారు. అధికంగా సౌరశక్తిని ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. స్టేషన్లు, డిపోలు, సర్వీస్ భవనాలు, పార్కింగ్ షెల్టర్లపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.

### టెండర్ల ప్రక్రియకు ఇక మోక్షం!

గతేడాది జూలైలో ప్రభుత్వం టెండర్లు పిలిచినప్పటికీ, కేంద్రం నుంచి డీపీఆర్ ఆమోదం లభించకపోవడంతో కాంట్రాక్ట్ సంస్థలు వెనుకడుగు వేశాయి. అక్టోబర్‌లో టెండర్ల గడువు ముగిసినా, సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన ఈ ప్రక్రియకు తాజా అనుమతులతో లైన్ క్లియర్ అయింది. డీపీఆర్‌కి గ్రీన్ సిగ్నల్ రావడంతో టెండర్లను తెరిచి పనులు ప్రారంభించేందుకు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ సిద్ధమవుతోంది.

### 12 మంత్రిత్వ శాఖల పరిశీలన

ప్రాజెక్టుకు సూత్రప్రాయ అంగీకారం లభించిన నేపథ్యంలో, కేంద్రం ఈ డీపీఆర్‌ను హోం, రక్షణ వంటి 12 కీలక మంత్రిత్వ శాఖలకు పంపనుంది. ఆయా శాఖల నుంచి అభ్యంతరాలు ఏమీ లేవని నిర్ధారించుకున్నాక, పీఐబీ సమావేశంలో తుది ఆమోదముద్ర వేయనున్నారు.

# అమాయకులకు సైబర్ శఠగోపం..!

- విదేశాల్లో భారీ జీతం జాబ్ పేరుతో సైబర్ మోసం
- చైనా సైబర్ మోసాల వలలోకి నిరుద్యోగులు
- కేటుగాళ్ళ పై సైబర్ క్రైం పోలీసుల పంజా
- కృష్ణ జిల్లా ఏజెంట్ అరెస్ట్ చేసిన పోలీసులు
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సీపీ విజ్ఞప్తి

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

తక్కువ చదువుతోనే విదేశాల్లో భారీ జీతంతో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ నిరుద్యోగ యువకులను మభ్యపెట్టి, వారిని ఆగ్నేయ దేశాలకు తరలించి చైనా ఆధారిత సైబర్ స్కామ్ కంపెనీలకు అమ్ముతున్న అంతర్జాతీయ మోసానికి విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అడ్డుకట్ట వేశారు. ఈ కేసులో ఇప్పటికే కోనసీమ జిల్లాకు చెందిన ఓ ఏజెంట్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు. తాజాగా కృష్ణ జిల్లాకు చెందిన మరో ఏజెంట్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు.

### టెలిగ్రామ్‌లో ఇంటర్వ్యూలు...

### మయన్మార్‌కు తరలింపు కేసు వివరాల్లోకి వెళితే...

విశాఖ జిల్లాకు చెందిన ఓ యువకుడిని టెలిగ్రామ్ ద్వారా సంప్రదించిన ఏజెంట్, మయన్మార్‌లో డేటా ఎంట్రీ ఉద్యోగం, భారీ జీతం అంటూ నమ్మబలికాడు. ఆన్‌లైన్ ఇంటర్వ్యూ నిర్వహించిన అనంతరం అతడిని మయన్మార్‌కు తీసుకెళ్లి, అక్కడ చైనా వారు నడుపుతున్న సైబర్ స్కామ్ కంపెనీలో పనిచేయించారు. సైబర్ మోసాలే లక్ష్యం ఆ కంపెనీల్లో పని చేసే యువకులకు ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అమాయకులను నమ్మించి మోసం చేయడంపై ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. చైనా కంపెనీలు అందించిన స్క్రిప్టుల ఆధారంగా సైబర్ క్రైమ్ మోసాలు చేయడమే వారి ప్రధాన లక్ష్యంగా ఉంది.

### యువకులను రూ.2 లక్షలకు అమ్మకం

విదేశాలకు వెళ్లాలని ఆశపడుతున్న యువకులను మాయ మాటలతో అక్కడికి రప్పించి, ఒక్కొక్కరిని సుమారు రూ.2 లక్షలకు చైనా ఆధారిత స్కామ్ కంపెనీలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడికి చేరిన యువకులకు స్కామ్ విధానాలపై శిక్షణ ఇచ్చి, మోసాలకు ఉపయోగిస్తున్నారు.

### మిలిటరీ రైడ్... ఇండియన్ ఎంబసీ జోక్యం

అక్టోబర్ 2025లో మయన్మార్‌లో మిలిటరీ అధికారులు సైబర్ స్కామ్ కంపెనీలపై దాడులు చేయడంతో పలువురు భారతీయులు కస్టడీలోకి వెళ్లారు. సుమారు 30 రోజుల తర్వాత ఇండియన్ ఎంబసీ జోక్యంతో వారిని భారత్‌కు పంపించారు. విశాఖకు తిరిగివచ్చిన యువకులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టి, పిల్లి అవినాష్ అనే ఏజెంట్ పాత్రను గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు.

### పోలీసుల హెచ్చరిక

మయన్మార్, కంబోడియా, వియత్నాం, లాఓస్ వంటి దేశాలకు వెళ్లి భారతదేశానికి వ్యతిరేకంగా స్కామ్ ఉద్యోగాలు చేయవద్దని పోలీసులు స్పష్టంగా హెచ్చరించారు. విదేశాల్లో భారీ జీతంతో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ ఎవరైనా మభ్యపెడితే అలాంటి మాటలు నమ్మవద్దని సూచించారు. స్కామ్ ఉద్యోగాలకు వెళ్లిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.




## ఏపీ బడ్జెట్ సమావేశాలు ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్షలి



**నర్సీపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు రేపటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రేపు ఉదయం 10 గంటలకు శాసనసభ, ఉదయం 11 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు , శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ లతో కూడిన సెక్రటరీల బృందం, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో పాటు పలువురు ఉన్నత పోలీస్ అధికారులు పాల్గొన్నారు. సమావేశాల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పీకర్ ఆదేశించారు. ముఖ్యంగా ప్రశ్నోత్తరాల సమయం మరియు జీరో అవర్‌లో సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారుల నుండి ఖచ్చితమైన సమాధానాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం కానున్నది. అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బి.ఎ.సి) సమావేశం జరగనుంది. ఈ సమావేశంలోనే సభ ఎన్ని రోజులు నిర్వహించాలి, బడ్జెట్ ఎప్పుడు ప్రవేశపెట్టాలి, ప్రభుత్వ వ్యవహారాలు అనే అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

: సిఐటియు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** కార్మిక, సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఎస్ ఈ జెడ్ లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము ,కన్వీనర్ కే సోము నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు, పై కక్ష కట్టి కార్మికులకు నష్టదాయకమైన, లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కష్టపడి పనిచేసే కార్మికులు, తీవ్రంగా నష్టపోతారు ఉన్న చట్టాలను తీసేసి కార్పొరేట్లకు, యాజమాన్యాలకు అనుకూలంగా మార్చుతున్నారు. వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో శ్రమ చేసే శ్రామికులందరూ పాల్గొని మన యొక్క నిరసనను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆర్ సత్తిబాబు, రమణ, తాతారావు, శ్రీను, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ కు నిదర్శంగా ఎంవిఆర్

- ప్రజాసేవే పరమావధిగా భావిస్తున్న సేవకుడు









**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ప్రజా సేవ కు నిదర్శంగా ఎంవిఆర్ . ప్రజాసేవే పరమావధిగా భావిస్తున్న సేవకుడు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ప్రజల బాగోగుల కోసం అర్జీలు పెట్టుకునేందుకు వీలుగా కార్యాలయాలు ఏర్పాటు చేయనున్న ఎం.వి.ఆర్ మాత్రమేనని చెప్పుకోవడంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పవచ్చు. తన శక్తినంత ధారబోస్తూ ప్రజా సేవ చేస్తున్న వ్యక్తి జిల్లాలో ఎం.వి.ఆర్ మాత్రమేనని ఆయన అభిమానులు తలెత్తుకొని చెప్పుకుంటున్నారు. ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి ఎంవిఆర్ ఒక్కరేనని ఆయన శ్రేయోభిలాషులు చెపుతున్నారు. సమాజ హితాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమవుతున్న వ్యక్తి, నేడు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమైనవిగా నిలుస్తున్నాయని ప్రజలు అంటున్నారు.అవసరంలో ఉన్న వారికి సహాయం అందిస్తూ, సామాజిక బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ జిల్లా వాసుల మన్ననలు పొందుతునట్లుగా ఎం వి ఆర్ రుజువు చేస్తున్నారని ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వార్థరహితంగా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయన సేవాభావం యువతకు ప్రేరణగా మారిందనేది ఎం.వి.ఆర్ అంతరంగీకుల భావన. ఇటువంటి వ్యక్తే సమాజానికి నిజమైన సంపదగా నిలుస్తారని ప్రజలు అభిప్రాయ పడుతున్నారని అందరి నోట్లో మాటగా ఉందనే అనవచ్చు. ఇటువంటి మంచి గుణం కలిగిన వ్యక్తి ఉగాది నాడేనా. రాజకీయ రంగ ప్రవేశం చేయాలని జిల్లా వాసులు ఎదురుచూస్తున్నారు. నిస్వార్ధంతో చేసే ప్రజాసావే ఎం.వి.ఆర్ కు శ్రీరామరక్ష.

## దళితులు డీ పట్టా భూములపై కూటమి డేగల కన్ను

✪ మా భూముల్ని ఈకుటమి నాయకుల నుంచి కాపాడే వారే లేరా ✪ మా భూములపై వీరి పెత్తనం ఏమిటి దళితులు కుటుంబాలు ✪ ఇదవో రోజు పంచదార్ల దళిత రైతుల న్యాయం చేయండి అంటూ ఆందోళన



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో దళిత రైతులు, తమ డి పట్టా భూములు ఎవరికి ఇవ్వమని, ఆందోళన చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, కే లోకనాథం, మండల కార్యదర్శి, జి దేవుడు నాయుడు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలైన దళిత రైతులకు, ప్రభుత్వం పేదరైదులు సాగులో ఉన్న భూములను, పేదలుగా గుర్తించి 1978లో డీ పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అప్పటినుంచి వారు జీడిమామిడి యూక్లిప్టస్వంటి చెట్లు పెంచుకొని జీవిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పుడు ఉన్నఫలంగా వీరు భూములు లాక్కోవాలని చూడడం అన్యాయమని తెలిపారు. వీరికి ఈ భూమిలో జీవనాధారం తప్ప, మరి ఆధారం లేదన్నారు. ఈ భూములపై, రైతు భరోసా, ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలు, ఈ భూములపై బ్యాంకుల్లో అప్పులు చేసుకుని కూడా, ఇతర పనులు చేసుకుని కూడా జీవిస్తున్న పేదలను పట్టుకొట్టడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం, అధికారులు, ఇప్పటి కైనా వీరికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రుత్తల రాంబాబు, నారాయణరావు, రామకృష్ణ, చింతకాయల శివాజీ, డి పట్టా కలిగిన దళిత రైతులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే, ఏపీ ఈఎంజేఏ 2026 డైరీలను ఆవిష్కరించిన

: జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే, ఏపీ ఈఎంజేఏ 2026 డైరీలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్ల భాస్కరరావు, కార్యదర్శి బీమరశెట్టి గణేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సిహెచ్ సర్వారావు (అవ్వ), రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యుడు ఆళ్ల వెంకట అప్పారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు మద్దాల రాంబాబు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.






# బోద వ్యాధిని నిర్మూలించడానికి అందరూ కృషి చేయాలి

## – జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**గుర్ల, ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ :** జిల్లాలో బోద వ్యాధిని పూర్తిగా నివారించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. మంగళ వారం మండలంలోని పాలవలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బోద వ్యాధి నివారణ ప్రత్యేక కార్యక్రమాన్ని కలక్టర్ మంగళవారం ప్రారంభించారు.పిల్లల చేత డిఇసి, ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగించారు.ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బోద వ్యాధి కేసులు ఒక్కటి కూడా కొత్తగా రాకూడదు అని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీని కోసం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు,రెండేళ్లు పైబడిన ప్రతి ఒక్కరి చేత డిఇసి, ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించాలని సూచించారు. గుర్ల మండలంలో ఫైలేరియా కేసులు వెలికి చూడటంలతో, ప్రత్యేక బోద నివారణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.బోద వ్యాధిని తేలికగా తీసుకోవద్దని ఒక్కరోజు మందులను వాడడం ద్వారా జీవితకాల రక్షణ పొందవచ్చునని కలక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, ఎంపిడిఓ పి .రవికుమార్, ఇన్ ఛార్జ్ తహశీల్దారు నారాయణమ్మ, వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్, సర్పంచ్ వల్లూరు రాము తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## రామతీర్థంలో పూజలు నిర్వహించిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్, భావన



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడిన వారిని కఠినంగా శిక్షించాలని జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డిసిఎంఎస్ మాజీ చైర్ పర్సన్ అవనాపు భావన కోరారు. పవిత్ర తిరుమల లడ్డూ కల్తీని ఖండిస్తూ మంగళవారం జనసేన ఆధ్వర్యంలో విజయనగరం బాలాజీ నగర్ విక్రమ్ నివాసం నుంచి రామతీర్థం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించి రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ధర్మాన్ని తప్పి పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి అపవిత్రం చేసిందన్నారు. రసాయనాలతో కూడిన నెయ్యి ని వినియోగించి లడ్డూ ప్రసాదాన్ని తయారు చేసి మహా అపరాధం చేసిందన్నారు. లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడినట్లు సిట్ రిపోర్టు తార్కానమన్నారు. భక్తుల మనోభావాలు, ప్రజల ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా వ్యవహరించిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి, ప్రతి హిందువు బాధ్యత వహించాలని కోరారు. ఈ చర్యను రాజకీయాలకు అతీతంగా హిందువులంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మంపై దాడి జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. వెంకటేశ్వరస్వామి పట్ల అపచారానికి పాల్పడిన వైకాపా నాయకులు మోకాలపై నిలబడి క్షమాపణ చెప్పాలని కోరారు. కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# శివరాం గ్రామంలో 324 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు




**గుర్ల (గరివిడి) ఫిబ్రవరి10 మేజర్ న్యూస్ :** మండలంలో శివరాం గ్రామంలో మిత్ర సేవా సంఘ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరంలో324 మంది రోగులు ఉచిత వైద్య సేవలు పొందారు.శ్రీకాకుళం జేమ్స్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా మందులు, బీపీ, షుగర్, ఇ సిజి, 2డి ఎకో వంటి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.324 మంది వైద్య పరీక్షలు చేయించుకొన్నారు.

ఈ కార్యక్రమంలోశివరాం గ్రామ మాజీ సర్పంచ్ కుమిలి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ గవిడి తాతారావు,మాతృ భూమి సేవా సంఘం గోపి,స్వాస్ సేవా సంఘం బూర్లే నాయుడు మిత్ర సేవా సంఘ అధ్యక్షులు గవిడి రామకృష్ణ,మిత్ర సేవా సంఘ సభ్యులు,గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి రోగులకు కావలసిన కనీస వసతులు కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జేమ్స్ హాస్పిటల్ వైద్య బృందానికి, సహకరించిన అందరికీ మిత్ర సేవా సంఘం సభ్యులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# కమిషనర్‌గా బాలస్వామి బాధ్యతల స్వీకరణ



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 10: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్‌గా బి.బాల స్వామి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్ ఛార్జ్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈఈ పిఎస్ వివి ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఏసీపీలు ఐవి రమణమూర్తి, హరిబాబు, టీపీఓ అప్పలరాజు, టెక్నికల్ ఆఫీసర్ ఫణి కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ రోజా వెంకట లక్ష్మి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఆర్ శివరామ కిరణ్, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు అప్పలరాజు, సాయిప్రసాద్,వినోద్ కుమార్,చిన్నం నాయుడు, సీనియర్ అసిస్టెంట్లు ఐ.రమేష్ రాజు, కె.కిరణ్, సిహెచ్ వివిఎం గాంధీ, నగర పాలక సంస్థ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరసింగరాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉద్యోగులకు న్యాయం చేయాలని పోస్టుకార్డు ఉద్యమం



**చీపురుపల్లి ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్) :** 11వ పిఆర్ సిలో జరిగిన ఆర్థికపరమైన నష్టానికి కూటమి హయాంలో న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆశించిన కాని, 2023 జూన్ ఒకటి నుండి అమలు కావలసిన పిఆర్సి కమీషన్ ను ఇంతవరకు నియమించ లేదని యూటీఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తున్నప్పటికీ చెల్లించవలసిన బకాయిలు పేరుకుపోతున్నాయని దీనివలన ఉద్యోగులు ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురి అవుతున్నారని పేర్కొన్నారు. పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలని, 29 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలి. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపునకు మార్గదర్శకాలు ప్రకటించాలి, సిపిఎస్ రద్దు చేయాలి, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్లు సమస్యలు వెంటనే పరిష్కరించాలి, రానున్న బడ్జెట్ సమావేశాలలో పై సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్న డిమాండ్ లతో ముఖ్యమంత్రికి పోస్టు కార్డు ఉద్యమం ద్వారా తెలియజేస్తున్నట్టు యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు తెలిపారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు చింత రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దువ్వాడ కృష్ణమూర్తి, జిల్లా కౌన్సిలర్ నడిపేన బలరాం, కోశాధికారి బొర్రా తవిటిరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయాలి : ఎంపిడిఓ



**బొబ్బిలి, ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండలంలో దిబ్బ గుడ్డి వలస గ్రామంలో హౌసింగ్ లేఔట్స్ సందర్శించి అక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ళను త్వరితగతిని పూర్తి చేయవలసిందిగా ఎంపిడిఓ పి. రవికుమార్ ఆదేశించారు. అలాగే ఉగాదికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయవలసినదిగా లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని కోరారు. సదరు మీటింగులకు స్థానిక గృహ నిర్మాణ శాఖ ఏఈ సూర్యనారాయణ ఏఈ హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్థానిక ఎంపీటీసీ నాగరాజు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాజువాక జోన్ అభివృద్ధికి మరింత కృషి

## • గాజువాక జోనల్ సమీక్షలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** విశాఖ నగర పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక జోను అభివృద్ధికి కృషి చేస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గాజువాకలో గాజువాక క్లబ్ లో గాజువాక నియోజకవర్గ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు లతో కలసి గాజువాక జోన్ అభివృద్ధి, పలు సమస్యలపై గాజువాక జోన్ కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి, పి.నల్లనయ్య, డివి రమణమూర్తి, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి, ఇతర జీవీఎంసీ గాజువాక జోన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముందుగా గాజువాక జోనల్ కార్యాలయంలో ఇటీవల అకాల మరణం చెందిన జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు గుమ్మిడి గోవిందరావుకు అందరూ సంతాపం తెలియజేశారు. అనంతరం గాజువాక నియోజకవర్గంలో ఉన్న వార్డులలోని కార్పొరేటర్లు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గాజువాక జోన్ కు సంబంధించి జోన్ కార్పొరేటర్లు వార్డులలో పలుచోట్ల, ప్రధాన రోడ్లలో ప్రజలు, వాహనాల రాకపోకల ఇబ్బంది దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చోట, నీటి ట్యాంకర్లు, రిజర్వాయర్లు నిర్మించాలని, చెరువులను, ఆట స్థలాలను అభివృద్ధి పరచాలని, పలు ప్రాంతాల్లో ప్రభుత్వ ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పార్కులు, సామాజిక భవనాలు, స్మశాన వాటికలు, ఆట స్థలాలు ఏర్పాటు చేయాలని, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు చాలాచోట్ల వేయవలసి ఉందని, కాలువలు క్రాసింగ్ లైన్ల వద్ద తాగునీటి పైప్ లైన్ లు కలుషితం కాకుండా సరిదిద్దాలని, కొండవాలు ప్రాంతాలలో విద్యుత్తు స్తంభాలు, నీటి సమస్య పరిష్కరించాలని, రోడ్లు, కాలువలు, ఫుట్పాతులు మరమ్మతులు చేపట్టాలని, టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టిన వారికి ఇళ్లను మంజూరు చేసి అందించాలని, కాలువలు, గెడ్డలు ఆధునీకరణ చేపట్టాలని, పారిశుద్ధ్య కార్మికులు, చెత్త తరలించే వాహనాలు కొరత ఉన్నందున కార్మికులు, వాహనాల సంఖ్య పెంచాలని, గాజువాక డంపింగ్ యార్డ్ సమస్య, గంగవరం పోర్టు వలన కాలుష్య సమస్య ను పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని, ఆటోనగర్ నుండి అగనంపూడి వరకు, పోర్టు నుండి సబ్బవరం రోడ్డు, శీలా నగర రోడ్డుకు అనుసంధానం రోడ్ల ఏర్పాటు చేయాలని, బీసీ రోడ్లో మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి వీధి వ్యాపారులకు వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలని, ఉన్న చెరువులను సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి పరచాలని, విజ్ఞాన్ కాలేజ్, దువ్వాడ రైల్వే స్టేషన్ నుండి వస్తున్న ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్లను అభివృద్ధి పరచాలని, టిడ్కో గృహాలలో మౌలిక వసతులు, యుజిడి కనెక్షన్లు కల్పించాలని, యారాడను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచాలని, గాజువాక ప్రాంతంలో రోడ్ల విస్తరణ చేపట్టి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని, రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి వెంటనే టిడిఆర్ లు ఇచ్చే ఏర్పాటు చేయాలని కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు, పల్లా శ్రీనివాసరావు, ఉరుకుటి రామచంద్రరావు, రాజానరామారావు, ఏ జే స్టాలిన్, భూపతి రాజు సుజాత, ఇమ్రాన్ మహమ్మద్, తిప్పల వంశీ రెడ్డి, పులి లక్ష్మీబాయి, గంధం శ్రీనివాసరావు, గంగారాం, రౌతు శ్రీనివాసరావు ఇల్లపు వరలక్ష్మి, లేళ్ళ కోటేశ్వరరావు బొండా జగన్నాథం, మొల్లి ముత్యాలు నాయుడు తదితరులు వారి వార్డుల సమస్యలను గాజువాక జోన్ సమీక్షలో శాసనసభ్యునకు, కమిషనర్ కు తెలిపి వినతి పత్రాలను అందించారు.

# గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం



**అనందపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** కణమాం పంచాయతీలో గ్రామ కమిటీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో బలంగా ఉండాలని ప్రతి కార్యకర్తకు బాధ్యత అందించేందుకు, గ్రామస్థాయిలో పంచాయతీ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం తెలిపారు. మండలంలో కణమాశీ పంచాయతీలో స్థానిక నాయకులు పినిశెట్టి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మనకు సత్యం పాల్గొన్నారు. పార్టీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు బాధ్యత ఉండాలని, ఈ సందర్భంగా తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేయడమే ముఖ్య ఉద్దేశంతో, అలాగే వైసిపి పార్టీని బలంగా తయారు చేయాలని పార్టీ అజెండాని, చేస్తున్నారని అనంతరం పంచాయతీ కమిటీలు బాధ్యతగల యువకులకు కమిటీలో స్థానం కల్పించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, సర్పంచ్ గండ్రెడ్డి శ్రీను, పినిశెట్టి సింహాచలం నాయుడు, సింహాద్రి శ్రీను, కోరాడ ముసలి నాయుడు, ఎర్ర అప్పలనాయుడు దుమ్మెద అప్పలసూరి శిణగం శీను సియాద్రి పరదేశి నాయుడు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా పక్కా నిర్మాణాలు

- గెడ్డ పోరంబోకు స్థలంలో నిర్మాణాలు
- సహకరిస్తున్న వీఆర్వో లక్ష రూపాయలు ముడుపులు
- పెందుర్తి తాసిల్దార్ పర్యవేక్షణ శూన్యం





**పెందుర్తి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మహావిశాఖ నగరంలో అధిక మొత్తంలో ప్రభుత్వ భూములు కబ్జా జరిగితే పెందుర్తిలోనే అత్యధిక సంఖ్యలో ప్రభుత్వ భూములు లూటీ కబ్జాలు జరుగుతున్నాయి దీనికి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సహకారం మెండుగా ఉంది అని స్థానికులు అంటున్నారు ఈ మధ్యకాలంలోనే సర్వేనెంబర్186,123, ఇప్పుడు పూలగానిపాలెం,మర్రి చెట్ల కాలనీ సర్వేనెంబర్ 126 గెడ్డ పోరంబోకు భూమిలో కబ్జా జరిగిన ప్రాంతంలో పక్కా గృహాలు నిర్మించేందుకు సన్న అద్దాలు జరుగుతున్నాయి ఈ నిర్మాణాలకు విఆర్ఓ పూర్తి సహాయ సహకారాలు అందించారని స్థానికులు ఆరోపణ ఇక్కడ నిర్మాణం జరపవద్దని గతంలో పెందుర్తి తాసిల్దార్ హెచ్చరికలు జారీ చేయడం జరిగినది అయినప్పటికీ వీఆర్వో సహకారంతో ఇక్కడ నిర్మాణాలు జరిపించేందుకు సిద్ధపడుతున్నట్టుగా స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ స్థలాల్లో కబ్జా చేసి నిర్మిస్తున్న నిర్మాణాలను నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు వీటిపై విశాఖ కలెక్టర్ ఆర్డిఓ స్పందించాలని కబ్జాకి గురైన భూములను స్వాధీన పరుచుకోవాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికా వీసా నిబంధనలలో మార్పులు

## – విద్యార్థి వీసాలలో 50 శాతం కోత
## – ప్రత్యామ్నాయంగా ఈబీ–5 మార్గం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** అమెరికా వీసా నిబంధనలలో పెను మార్పులు సంభవించాయని అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ అటార్నీ నడదూర్ ఎస్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బీచ్‌రోడ్డులో ఉన్న ఒక హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది భారతీయ విద్యార్థులకు జారీ చేసే ఎఫ్–1 వీసాల్లో 50 శాతం తగ్గుదల నమోదైందన్నారు. హెచ్–1బీ వీసా నిబంధనల్లో వచ్చిన మార్పులు, పెరిగిన ఫీజులు, గ్రీన్ కార్డ్ కోసం వేచి చూడాల్సిన సుదీర్ఘ కాలం దృష్ట్యా, భారతీయులకు 'ఈబీ–5 ఇన్వెస్టర్ ప్రోగ్రామ్' ఒక సురక్షితమైన, వేగవంతమైన ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక చర్చల్లో ఇమ్మిగ్రేషన్ ప్రధానాంశంగా ఉందన్నారు. దీనివల్ల భారత్ గణనీయంగా ప్రభావితమవుతోందన్నారు. విద్యార్థి, పని వీసాల నుంచి గ్రీన్ కార్డ్ బ్యాక్‌లాగ్‌ల వరకు భారతీయ దరఖాస్తుదారులు మునుపెన్నడూ లేని విధంగా కఠినమైన తనిఖీలను, జాప్యాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందుకే ఈబీ–5 ఇన్వెస్టర్ ప్రోగ్రామ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అర్థం చేసుకోవడం ఎంతో కీలకమన్నారు. విద్యార్థి వీసాల తగ్గుదల, హెచ్–1బీ నిబంధనల్లో మార్పులు, కఠినమైన కాన్సులర్ తనిఖీల కారణంగా ఈ ఏడాది ఎఫ్–1 స్టూడెంట్ వీసాలు 50 శాతం తగ్గాయన్నారు. విద్యార్థులు కేవలం గుర్తింపు పొందిన విద్యా సంస్థలకే దరఖాస్తు చేసుకోవాలని, రికార్డులు ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, చిన్నపాటి దొంగతనాలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం వంటి చిన్న పొరపాట్లు కూడా ఇప్పుడు వీసా నిరాకరణకు దారితీస్తాయని హెచ్చరించారు.హెచ్–1బీ వీసాల్లో కీలక మార్పులు వచ్చాయన్నారు. అమెరికా వెలుపల ఉన్న కాన్సులేట్‌లలో వీసా పొందేందుకు ఎంప్లాయర్స్ లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అమెరికాలో ఉండి స్టేటస్ మార్చుకునే వారికి ఇది వర్తించదన్నారు. ఉన్నత విద్య, ఎక్కువ వేతనం ఉన్న వారికే ప్రాధాన్యత ఇచ్చేలా వెయిటెడ్ లాటరీ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. మొత్తం హెచ్–1బీ వీసాలలో 70 శాతం భారతీయులకే లభిస్తున్నప్పటికీ, గ్రీన్ కార్డ్ కోసం 10 నుంచి 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ నిపుణులను అనిశ్చితిలో పడేస్తోందని పేర్కొన్నారు. ?ఎటువంటి కోటాలు లేని ఎల్–1 ఇంట్రా–కంపెనీ ట్రాన్స్‌ఫర్ వీసాలు స్థిరమైన మార్గాలని సూచించారు. ముఖ్యంగా అమెరికాలో కార్యకలాపాలు ప్రారంభించాలనుకునే టెక్స్‌టైల్ ఎగుమతిదారులకు ఇది గొప్ప అవకాశమన్నారు. ఈబీ–5 ఇన్వెస్టర్ ప్రోగ్రామ్ శాశ్వత నివాసానికి సులభతరమైన మార్గమన్నారు. శాశ్వత నివాసం పొందాలనుకునే వారికి ఇది అత్యంత ఆచరణాత్మకమైన మార్గమన్నారు. టార్గెటెడ్ ఎంప్లాయ్‌మెంట్ ఏరియాల్లో (టీఈఏ) ఉన్న రీజినల్ సెంటర్లలో 800,000 డాలర్ల పెట్టుబడి పెట్టడం ద్వారా గ్రీన్ కార్డ్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో ఉద్యోగ కల్పన బాధ్యతను యూఎస్సీఐఎస్ గుర్తింపు పొందిన సెంటర్లే చూసుకుంటాయన్నారు. 30 ఏళ్ల అనుభవంతో వేల సంఖ్యలో ఈబీ–5 కేసులను ఫైల్ చేశానన్నారు. నా దగ్గర దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ గ్రీన్ కార్డ్ వచ్చిందన్నారు. 4–6 ఏళ్లలో వారి పెట్టుబడి తిరిగి లభించిందన్నారు. ఒక్క కేసు కూడా తిరస్కరణకు గురి కాలేదన్నారు. అమెరికాలో ఉన్న ఈబీ–5 దరఖాస్తుదారులు ఐదు నెలల్లోనే పని చేయడానికి అనుమతి పొందవచ్చని, కాన్సులేట్ సందర్శనల అవసరం ఉండదని పేర్కొన్నారు. పెట్టుబడి భద్రత తమ ప్రాథమిక లక్ష్యమని చెప్పారు.

# ఆచార్య డా. ముని ఆదర్శ్ జీ కి "స్పిరిచువల్ సైంటిస్ట్ అవార్డు" ప్రధానం




**విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక విద్యా రంగాలకు గర్వకారణమైన వేళలో ప్రపంచ ప్రఖ్యాత జైన సన్యాసి ఆచార్య డా. ముని ఆదర్శ్ జీ కి ప్రతిష్ఠాత్మకమైన "స్పిరిచువల్ సైంటిస్ట్ అవార్డు" ప్రదానం చేశారు. ఈ అవార్డును అమెరికాకు చెందిన ఈ క్యూ ఫర్ పీస్ అంతర్జాతీయ సంస్థ డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ సంస్థలు సంయుక్తంగా విశాఖపట్నంలోని ఐఐఎం లో అందజేశాయి. ఆర్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్. ఎస్.పి.రవీంద్ర, ఐఐఎఎం డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్, ఈక్యూ4పీస్ (యుఎస్ఎ) వైస్–ప్రెసిడెంట్ డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ చేతుల మీదుగా ఈ పురస్కారం ప్రదానం చేశారు. జైన తత్వశాస్త్రం, ప్రివెంటివ్ వెల్నెస్ మరియు విలువల ఆధారిత విద్యా రంగాల్లో ఆచార్యజీ చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేశారు. జైనిజంలో డాక్టరేట్ పట్టా పొందిన ఆచార్య డా. ముని ఆదర్శ్ జీ, ప్రాచీన జైన జ్ఞానాన్ని ఆధునిక మానవ వికాస నమూనాలతో సమన్వయం చేసిన ఆధ్యాత్మిక శాస్త్రవేత్తగా విశేష గౌరవం పొందారు. ఆయన రూపొందించిన "సెవెన్ కోడ్స్ ఆఫ్ ప్రివెంటివ్ హెల్త్ అండ్ వెల్–బీయింగ్" మరియు "ఫైవ్ ఇంటెలిజెన్సెస్ మోడల్" వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యం, మానసిక స్పష్టత, భావోద్వేగ సమతుల్యత మరియు అంతః ప్రజ్ఞ వంటి అంశాలను సమగ్రంగా సమన్వయపరుస్తాయి. నియంత్ ఎడ్యూవర్సిటీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ద్వారా ఆయన నైతిక నాయకత్వం, యువ శక్తి అభివృద్ధి, జైన అధ్యయనాల పరిశోధన మరియు విలువల ఆధారిత రూపాంతర విద్యను ప్రోత్సహిస్తున్నారు. ఆచార్యజీ సేవలను ప్రముఖులు ప్రశంసిస్తూ, ఆధ్యాత్మికత మరియు శాస్త్రీయ దృక్పథాల మధ్య వారధిగా ఆయన కృషిని అభివర్ణించారు. ముగింపులో శాంతి, భావోద్వేగ విద్య మరియు సమగ్ర శ్రేయస్సు కోసం పరస్పర సహకారాన్ని మరింత విస్తరించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి!

**● ఆధారాల్లేని ఆరోపణలతో భక్తుల మనోభావాలతో ఆటలా? ● కల్తీ నెయ్యి వచ్చింది, వాడింది చంద్రబాబు హయాంలోనే.. ● సిట్ చార్జిషీటుతో కుట్రలన్నీ బట్టబయలు ● మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్**



**నరసన్నపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అడ్డగోలు అబద్ధాలు చెప్పి కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను గాయపరిచిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి" అని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ డిమాండ్ చేశారు. మంగళవారం నరసన్నపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన సిట్ చార్జిషీటులోని ముఖ్యాంశాలను ప్రస్తావించారు. లడ్డూ తయారీ నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని దేశంలోని అత్యున్నత సంస్థలు స్పష్టం చేశాయని ధర్మాన గుర్తుచేశారు. జంతువుల కొవ్వు, పంది కొవ్వు, ఫిష్ ఆయిల్ ఉండే అవకాశం చాలా తక్కువని ల్యాబ్ నివేదికలు చెబుతున్నా, రాజకీయ లబ్ధి కోసం బాబు విష ప్రచారం చేశారని మండిపడ్డారు. నిర్ధారణ లేని రిపోర్టులతో ఎలా మాట్లాడుతారని గతంలోనే సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టిందని ఆయన పేర్కొన్నారు. కల్తీ ఆరోపణలు ఎదుర్కొంటున్న నెయ్యి ట్యాంకర్లు 2024 జూన్, జులై నెలల్లో, అంటే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే టీటీడీకి వచ్చాయని ధర్మాన ఆధారాలతో సహా వివరించారు. జులై 25న నాణ్యత లేదని టీటీడీ తిప్పి పంపిన 4 ట్యాంకర్లను, జులై 27న దొడ్డిదారిన మళ్లీ టీటీడీలోకి పంపి లడ్డూ ప్రసాదంలో వాడారని సిట్ చార్జిషీటులో (పేజీ 44) స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. వివాదాస్పద 'భోలే బాబా' (హర్ష్ ఫ్రెష్ డైరీ) కంపెనీకి 2019 మార్చిలో అనుమతులు ఇచ్చింది కూడా చంద్రబాబేనని గుర్తుచేశారు. గత టీడీపీ హయాంలోనే కేజీ నెయ్యిని రూ. 320 వంటి తక్కువ ధరలకు కొనుగోలు చేశారని వివరించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే వైఎస్సార్‌సీపీపై బురదజల్లుతున్నారని, ఇప్పటికైనా ఈ నీచ రాజకీయం ఆపి భక్తులకు క్షమాపణ చెప్పాలని ధర్మాన డిమాండ్ చేశారు.

# మత్స్య సంపద ఉత్పత్తులపై శిక్షణ

**⇨ చేపల తో తయారు చేసే పదార్థాలపై శిక్షణ ⇨ మోగదలపాడు గ్రామ స్వయం సహాయక సభ్యులకు 15 రోజులు శిక్షణ ⇨ నాబార్డ్ సహకారం సెర్ప్, డిఆర్డిఏ పర్యవేక్షణ - శిక్షణ పూర్తయిన తర్వాత నాబార్డ్ సహకారంతో యూనిట్ ఏర్పాటుకు రుణ సదుపాయం ⇨ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి ⇨ శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** చిన్న తరహా వ్యాపారభివృద్ధిలో స్వయంకృషితో మహిళలు ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నాబార్డ్ ద్వారా మహిళలు కు 15 రోజులు శిక్షణ అందిస్తూ స్వయం సమృద్ధిగా అభివృద్ధి చెందేందుకు తోటపాటునందిస్తున్నామని అవకాశాలను స్వయం సహాయక సభ్యులు వినియోగించుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. మంగళవారం గార మండలం మోగధలపాడు గ్రామంలో నాబార్డు సహకారంతో శ్రీ సహాయక సభ్యులకు చేపల ఉత్పత్తులపై తయారు చేసే విధానంపై ముఖ్యంగా రొయ్యల పచ్చళ్ళు, చేపల వంటలు తదితర ఉత్పత్తులపై తయారు చేసే విధానంపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సెర్ప్ డిఆర్డిఏ పర్యవేక్షణలో వివిధ రకాల చాపల వరి కోతలపై, చేపలతో తయారు చేసిన పదార్థాలపై శిక్షణ అందించి ,శిక్షణ కాలములో రోజుకు 50 రూపాయలు ప్రోత్సాహం అందిస్తూ , పూర్తయిన తర్వాత సభ్యులు వ్యక్తిగతంగా, గ్రూపుగా ఏర్పడి వ్యాపారం చేసుకునేందుకు యూనిట్లు నిర్వహించేందుకు నాబార్డ్ ద్వారా ఆర్థిక సహకారం కల్పిస్తామని అవకాశాలను స్వయం సహాయక సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. నాబార్డ్ డీడీఎం రమేష్ కృష్ణ, డిఆర్డిఏ పర్యవేక్షకులు, మోగధలపాడు గ్రామ పెద్దలు, మహిళలు, స్వయం సహాయక సంఘ సభ్యులు, నేతలు పాల్గొన్నారు.

## లింగాలవలస,చల్లవానిపేట పాఠశాలలో అకస్మిక తనిఖీలు



**జలుమూరు, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ లింగాలవలస పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రవికుమార్ అకస్మకముగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ అనేది కూలం కుసుముకుసుము గా చూస్తూ, పాఠశాల పరిసరాలను, టాయిలెట్స్ ను, పరిశు భ్రతను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్ గురించి విద్యార్థులను ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చల్లవానిపేట జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో ఎండీఎం వివరాలు అసైన్మెంట్ బుక్స్ 10వ తరగతి విద్యార్థుల ప్రోగ్రెస్సు పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థుల సంఖ్య ను తగిన సూచనలు, సలహాలు అందించారు. లింగాల వలస పాఠశాలకు ప్రస్తుతము ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ బయాలజీ, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష ఖాళీ అని చెప్పగా ఆ పాఠశాలకు డిప్యూటేషన్ పద్ధతిపై మండల విద్యాశాఖ అధికారి గారికి అడ్జస్ట్ చేయమని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు, శ్రీనివాసరావు, నిర్మలాదేవి,చల్ల దుర్గాప్రసాదరావు, జల్లు రమణమూర్తి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే ఉచిత మెగా వైద్య శిబిరం

**నందిగాం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** బుధవారం నాడు నందిగం మండలం కనితివూరు గ్రామ పెద్దలు - యూత్ ఆధ్వర్యంలో... జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం సౌజన్యంతో... ఉచిత మెగా వైద్య శిబిరం కనితివూరు లో నిర్వహించబడుతుంది అని ఒక ప్రకటన లో తెలిపారు..!! ఈ శిబిరంలో బి.పి. షుగర్, కంటి పరీక్షలు, ఈసీజీ గుండె పరీక్ష ఉచితంగా చేయబడుతుంది అని తెలిపారు..అలాగే ఈ శిబిరంలో అవసరం అయినా పేషెంట్స్ కు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. కావున ఈ చక్కటి వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.




# ముఖలింగం ఉత్సవాలకు కంట్రోల్ రూమ్ నిఘా

**: కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగ క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా 'కంట్రోల్ రూమ్' ఏర్పాటు చేశామని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన తుది ఏర్పాట్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాల సమయంలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ కేంద్రంగా పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. "కంట్రోల్ రూమ్‌లో ప్రతి లైన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి సిబ్బంది విధుల్లో ఉంటారు. తమకు కేటాయించిన విభాగాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును వీరు నిరంతరం పర్యవేక్షిస్తుండాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినా, భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినా వెనువెంటనే స్పందించాలి" అని స్పష్టం చేశారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసులకు చెందిన ప్రతినిధులు కంట్రోల్ రూమ్‌లో ఉండి క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేయాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తుల రద్దీని బట్టి క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయాలన్నారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా వచ్చే దృశ్యాలను కంట్రోల్ రూమ్ నుంచి నిశితంగా పరిశీలిస్తూ భద్రతను పటిష్టం చేయాలని ఏఎస్పీకి సూచించారు. వేడుకల్లో భాగంగా. 18వ తేదీన జరిగే చక్రతీర్థ యాత్రకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పార్కింగ్ స్థలాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ మరోసారి హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఏఎస్పీ కేవీ రమణ, టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్ త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్**



**నరసన్నపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** పార్టీ కమిటీలను డిజిటలైజేషన్ త్వరగా పూర్తి చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కోరారు. మంగళవారం నరసన్నపేట పార్టీ కార్యాలయం లో పార్టీ కమిటీలు డిజిటలైజేషన్ పై ఎంపీపీలు, జెడ్పీటీసీ లు మండల నాయకులు సర్పంచ్లు, ఎంపిటిసిలు, క్లస్టర్ కో ఆర్డినేటర్లు, పి.ఓ.సిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్ గారు మాట్లాడుతూ పార్టీ కమిటీ లో ఉన్న ప్రతి ఒక్కరికి ఐడి కార్డు అందజేస్తామని తద్వారా పార్టీ సంస్థ గత నిర్మాణం పటిష్టంగా తయారవుతుందని తెలిపారు . అలాగే యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి పక్షం లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు దక్కుతుందని రాబోయేది మన ప్రభుత్వం అని కార్యకర్తలకు బరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమం నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.




## పాలకొండ పట్టణం లో సబ్ కలెక్టర్ సుడిగాలి పర్యటన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణం లో సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాద్ పవార్ మంగళవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. పట్టణంలో పెదకాపువీధి,గారమ్మ కాలనీ, గేదెలవారివీధి, మరియు మరి కొన్ని వీధులలో తెల్లవారు జామున పర్యటించిన సబ్ కలెక్టర్ కాలువలలో పేరుకుపోయిన చెత్త, కాలువలలో పూడిక తీయకపోవడం, రోడ్ల పైన చెత్త పేరుకు పోవడంతో నగర పంచాయతీ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు.పట్టణంలో పేరుకుపోతున్న చెత్త పై నగర పంచాయతీ సిబ్బందికు మరియు స్థానిక ప్రజలకు సబ్ కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈయనతో పాటు నగర పంచాయతీ కమిషనర్ రతన్ రాజు మరియు నగర పంచాయతీ శానిటేషన్ సిబ్బంది. పాల్గొన్నారు.

రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రల పరిధిలో

## గర్భిణీలకు వైద్య పరీక్షలు



**సీతానగరం ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ :** మండలంలో సీతానగరం, పెదంకలాం రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీలకు ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించే పిఎమ్ఎస్ఎంఎ (ప్రదాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్) భాగంలో వైద్యాధికారులు డాక్టర్ ఉషా రాణి, పావని, శ్రీకాంత్‌లు గర్భిణులకు వైద్య పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు గర్భిణీలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ముఖ్యంగా క్రమం తప్పకుండా ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్ చెకప్ లు చేసుకో వాలని, అంగన్వాడీ సిబ్బంది అందజేస్తున్న పౌష్ఠికాహారాన్ని సద్వినియోగం చేసుకోవడం, వైద్య సిబ్బంది ఇస్తున్న ఐరన్, కాల్షియం మాత్రలు వేసుకోవడం ద్వారా రక్తహీనత నివారణ మే కాక, సరైన బరువు కల్గి సాదారణ ప్రసవం సుభంగా అయ్యేందుకు దోహద పడుతుందని, పిహెచ్‌సిల్లో సాదారణ ప్రసవాలు అయ్యేందుకు అవసరమైన సదుపాయాలు న్నాయని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల సూపర్ వైసర్స్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాభివృద్ధి సమాజ భాగస్వామ్యంతో సాధ్యం

**- జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ**

**- ఏపీవో వై.శంకరరావు, ఏఎంఓ జి.కోటేశ్వరరావులు**

**- ఎంఈఓలు పి.జోగారావు, కె.కొండలరావులు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విద్యాభివృద్ధి సమాజ భాగస్వామ్యంతోనే సాధ్య పడుతుందని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి పి బ్రహ్మాజీ అన్నారు.మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామములోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యులకు మంగళవారం విద్యాంజలి 2.0 కార్యక్రమంలో భాగంగా శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి పి బ్రహ్మాజీ మాట్లాడుతూ ప్రభుత్వ నూతనంగా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయా లు, సేవలకు గాను వాలంటీర్లు భాగస్వామ్యం పెంపొందించేకు సమాజ భాగస్వామ్యాన్ని పరిగణ లోకి తీసుకోవాలన్నారు.విద్యాభి వృద్ధికి తోడ్పడే విధముగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్‌లో ప్రభుత్వ పాఠశాలలన్నింటిని ఉపాధ్యాయు లు రిజిస్ట్రేషన్ చేసుకుని తమకు అవసరమైన సేవలను కావలసిన మౌలిక సదుపాయాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వై.శంకర రావు, ఏఎంఓ జి.కోటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి(1) పి.జోగా రావు,మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావు, సిఆర్‌పి బోను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

**- శివరాత్రి పండుగ సందర్భంగా పోలీస్ సిబ్బంది అప్రమతంగా ఉండాలి**

**- పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాలు జారీ**




**పార్వతీపురం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలని, ముందస్తు చర్యల ద్వారా ఎటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్స్ ని బైండోవర్ చేయించాలని, ప్రతి సిబ్బంది లోకల్ సంబంధిత సోషల్ మీడియా గ్రూపులో ఉంటూ వైరల్ అయ్యే సమాచారాన్ని గమనించి అధికారులకు ఎప్పటికప్పుడు చేరవేయాలి అన్నారు. మహిళా పోలీసులతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలన్నారు. శివరాత్రి సందర్భంగా జిల్లాలోని ప్రధాన శివాలయాలతో పాటు చిన్న, పెద్ద ఆలయాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఆలయాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలు, రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్ల వద్ద తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.బందోబస్తు విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది తన యొక్క విధులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశిత విధి లే కాకుండా అవసరాన్ని బట్టి విధులు నిర్వహించాలని తెలియజేశారు.భక్తులకు సులభమైన సురక్షితమైన దర్శనాన్ని కల్పించేలా క్యూ లైన్ల వద్ద రాకపోకల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి.పిక్ పోకెటేర్స్, అనుమానితుల గురించి ఆరాతీస్తూ ఉండాలి. మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. రాత్రంతా కొనసాగనున్న జాగరణ కార్యక్రమాల దృష్ట్యా అదనపు గస్తీ ఏర్పాటు చేయాలి.అదేవిధంగా అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ నిర్వర్తించాల్సిన విధులు పట్ల తగు సూచనలు చేశారు ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానం కలిగి సీసీటిఎన్ఎస్ పట్ల అవగాహన కలిగి ఉండాలి అన్నారు. త్వరలో సిబ్బంది అందరికీ సిసిటిఎన్ఎస్ ట్రైనింగ్ రీప్రెస్సింగ్ కోర్స్నేర్పడంజరుగుతుందన్నారు. దర్యాప్తాధికారులు కేసులు దర్యాప్తు చేసి వాటిని సిసిటిఏన్నెస్ లో అప్లోడ్ చేయాలి. 60 రోజులలో చార్జ్‌షీట్ ఫైల్ చేయాలిఅని సూచించారు. దొంగతనాలు జరగకుండా గస్తీ తిరగాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దొంగతనాలు, రోడ్ సేఫ్టీ, సైబర్ నేరాలు, ఉమెన్స్ సేఫ్టీ ,డ్రగ్స్ కోసం ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు.హెల్మెట్ ప్రతి ఒక్కరూ ధరించేలా విజిబుల్ పోలీసింగ్ చేస్తూ అవగాహన కల్పించాలని హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వలన చనిపోయిన వారు ఎక్కువగా ఉన్నారని తెలియజేసారు.ప్రతి పోలీసులు తప్పకుండా శిరస్త్రాదరణం ధరించి వాహనాలను నడపాలి.. లేనియెడల చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బంది యొక్క విజ్ఞతలు,విన్నపాలు స్వీకరించి వాటికి పరిష్కార మార్గం చేపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా అదనపు ఎస్పి ఎం వెంకటేశ్వరరావు, ఎస్‌బి సిఐ రమణమూర్తి, సోషల్ మీడియా సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ నాయుడు జిల్లా సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్స్ విజయవంతం

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వై.నాగేశ్వరావు**



**పార్వతీపురం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు 10-02-2026 నాటికి విజయవంతంగా ముగిశాయి.జిల్లాలో ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు మూడు విడతలుగా 27-01-2026 నుంచి 10-02-2026 వరకు నిర్వహించగా,జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు రెండు విడతలుగా 01-02-2026 నుంచి 10-02-2026 వరకు సజావుగా పూర్తయ్యాయి. 44 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.ఈ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో మొత్తం 44 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలకు మొత్తం 10,026 మంది విద్యార్థులు కేటాయించబడగా, వివిధ కారణాల వల్ల 300 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డిఐఈఒ తెలిపారు. అనుభవజ్ఞుల పర్యవేక్షణలో నిర్వహణఈ పరీక్షలను జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికార వై.నాగేశ్వరరావు, డిఈసి-1సవరపు రావణ,డిఈసి-11వేమూరి హరగోపాల్, డిఈసి లాల్ ఆకుల రాజు, డిఈసి ఒకేషనల్ బోటు రాజేష్‌ల సమన్వయం, పర్యవేక్షణతో పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా శాంతియుతంగా, సాఫీగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది, పరీక్షా కేంద్రాల నిర్వాహకుల సహకారంతో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## వన్ స్టాప్ సెంటర్ సేవలపై విద్యార్థులకు అవగాహన

**జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి కనకదుర్గ ఆదేశాల మేరకు కార్యక్రమం**

**సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ శాంతి కుమారి, కళ్యాణి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం పార్వతీపురం వన్ స్టాప్ సెంటర్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కనకదుర్గ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్ స్టాప్ సెంటర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ శాంతి కుమారి తెలిపారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహహింస, బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181 తదితర అంశాలపై అవగాహన కల్పించామన్నారు.అదే విధంగా బాల్య వివాహాలు తదితర అంశాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులతో పాటు పారామెడికల్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు దానా బేసిన్లు పంపిణీ



**రామభద్రపురం: మేజర్ న్యూస్ :** విశాఖ డెయిరీ పాడి రైతులకు ఉచితంగా దానా బేసిన్లు పంపిణీ చేస్తున్నట్లు స్థానిక మేనేజర్ రామ చంద్ర రావు, ఏరియా పర్యవేక్షకులు లక్ష్మం నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆరికతోట పాల కేంద్రం లో ప్రెసిడెంట్ ప్రతినిది జగన్మోహన్ రావు, వేతన కార్యదర్శి పీవీ సత్యారావుల చేతుల మీదుగా సుఖీభవ కార్డు కలిగిన పాల ఉత్పత్తి దారులకు బేసిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యారావు మాట్లాడుతూ ప్రతియేటా రైతులకు బోనస్‌తో పాటు బహుమతి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని ఆ సాంప్రదాయాన్ని కొనసాగించిన చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్‌కు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ఉద్యోగులకు న్యాయం చేయాలని పోస్టుకార్డు ఉద్యమం



**చీపురుపల్లి ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్) :** 11వ పిఆర్ సిలో జరిగిన ఆర్థికపరమైన నష్టానికి కూటమి హయాంలో న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆశించిన కాని, 2023 జూన్ ఒకటి నుండి అమలు కావలసిన పిఆర్సి కమీషన్ ను ఇంతవరకు నియమించ లేదని యూటీఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తున్నప్పటికీ చెల్లించవలసిన బకాయిలు పేరుకుపోతున్నాయని దీనివలన ఉద్యోగులు ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురి అవుతున్నారని పేర్కొన్నారు. పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలని, 29 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలి. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపునకు మార్గదర్శకాలు ప్రకటించాలి, సిపిఎస్ రద్దు చేయాలి, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్సు సమస్యలు వెంటనే పరిష్కరించాలి, రానున్న బడ్జెట్ సమావేశాలలో పై సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్న డిమాండ్ లతో ముఖ్యమంత్రికి పోస్టు కార్డు ఉద్యమం ద్వారా తెలియజేస్తున్నట్టు యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు తెలిపారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు చింత రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దువ్వాడ కృష్ణమూర్తి, జిల్లా కౌన్సిలర్ నడిపేన బలరాం, కోశాధికారి బొర్రా తవిటిరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించండి

### అధికారులకు, ఉద్యోగులకు కమిషనర్ బాలస్వామి ఆదేశం



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 10: మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు స్వీక రించిన అనంతరం బాల స్వామి కార్యాలయంలో అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ సమయపాలన పాటిం చాలని ఆదేశించారు. అకౌంట్స్ సెక్షన్, ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, టౌన్ ప్లానింగ్, టౌన్ సర్వేయర్ విభాగంతో పరిపాలనా విభాగం (సిసెక్షన్), ప్రజారోగ్య విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి అన్ని వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు వెళ్లారు. అంతకు ముందు విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. అత్యవసర సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు. నగర ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు.

# పరమ శివుడి మహాశివరాత్రికి మహోన్నత ఏర్పాటు

### కొవ్వాడ స్వయంభు శివాలయంలో భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు
### విలేకర్ల సమావేశంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్ణయం





**పూసపాటిరేగ, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** స్వయంభు శివాలయంగా భావించే రుద్రునికి మహా శివరాత్రి పర్వదినాన పలు ఆధ్యాత్మిక కార్యక్ర మాలను నిర్వహించనున్నట్లు కొవ్వాడ గ్రామ, ఆలయ కమిటీ, పంచాయతీకి చెందిన మహిళలు తెలిపారు. మండలంలోని కొవ్వాడ శివాలయ ప్రయాణంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ పంచాక్షర ఆలయాల్లో స్వయంభుగా వెలసిన రుద్రునిగా భక్తులు భావించడంతో శివరాత్రి పర్వదినాన పరమశివుడికి మహోన్నతమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్మానించారు.

పరమశివునికి ప్రీతికరమైన మహాశివరాత్రి పర్వదినమైన ఆదివారం రోజున భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని భావించి ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ పెద్దలు, కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. వేద పండితుల సమక్షంలో వేకువజాము నుంచే పంచామృతాలతో కూడిన రుద్రాభిషేకాలు, జలాభిషేకాలు , మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అన్నభిషేకాలను నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా సాయంత్రం సంజాబ్యాల సమయంలో సహస్రదీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. శివుని ప్రీతికరమైన లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్వదినాన ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు శివనామ స్మరణతో కూడిన పారాయణాన్ని నిరంతరం నిర్వహించడమే కాకుండా, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అభిషేకాలను చేయించుకునేందుకు ఏర్పాటు చేయడమే కాకుండా విచ్చేసిన భక్తులకు అల్పాహారం, అన్న మహా సమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు గ్రామ పెద్దలు స్పష్టం చేశారు.

# స్త్రీనిధి రుణాల మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం




**తెర్లా ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్) :** స్త్రీ నిధులు కావలసిన డ్వాక్రా మహిళలు దరఖాస్తులు చేసుకోవచ్చని ఏపిఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు దేవకోట లలిత అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏపిఎం ఉమామహేశ్వర మాట్లాడుతూ 2025 26 సంవత్సరమునకు స్త్రీనిధి కింద కొత్త రుణాలు మంజూరు కోసం దరఖాస్తులు కోరుతున్నామని అందుకు ఆరు కోట్ల 20 లక్షలు నిధులు సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. అయితే గతంలో ఐదు కోట్లు రుణాల ఇవ్వగా 67 స్వయం సహాయక సంఘాల డ్వాక్రా మహిళల 536 మంది సభ్యులకు రుణాలు ఇచ్చినట్టు తెలిపారు .అయితే అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్య మహిళలు కు అక్షరాస్యత కలిగిన మహిళలుగా అక్షర జ్ఞానాన్ని నేర్పించాలని ఆయన సూచించారు. నిరక్షరాస్య వయోజన మహిళలకు రాత్రిపూట తరగతుల నిర్వహించి వారిని అక్షరాస్యత మహిళ లుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా వివో ఏలుకు వివో అధ్యక్షులకు విషయాన్ని అర్థమయ్యేలా వివరించారు. ప్రతినెల 10వ తేదీన జరుగు మహిళ సమాఖ్య సమావేశానికి ఆయా వివోలు విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు తీసుకున్న రుణాలు వాయిదా పద్ధతిలో సక్రమంగా సకాలంలో చెల్లించే విధంగా చూడాలని మరొకసారి ఆదేశించారు. సమావేశంలో 43 మంది గ్రామ సంఘాలు ఈసీ సభ్యులు సిసిఎస్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, మేయర్‌ను కలిసిన కమిషనర్ బాలస్వామి





**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 10: మేజర్ న్యూస్ :** విజయ నగరం నగర పాలక సంస్థ కమిషనర్‌గా బి.బాలస్వామి బాధ్యతలు స్వీకరిం చిన తర్వాత జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ప్రాధాన్యత అంశాల వారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు చేతులు మీదుగా బాధితులకు అందజేశారు. విజయనగరం పార్టీ కార్యాలయంలో దత్తిరాజేరు మండలం, ఇంగిలాపల్లి గ్రామానికి చెందిన నడిపూరు లక్ష్మి 23,400, కోరాడ పార్థసారథికి 67,519, పాచిలవలస గ్రామానికి చెందిన పెంకీ శ్రీరామ లక్ష్మణ 81,101, అలాగే వి కృష్ణాపురం గ్రామానికి చెందిన నాగులు మోహన్ రావుకు 30,541 రూపాయలు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, క్లస్టర్ ఇన్చార్జి తాడ్డి రవి, ఆయా గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మా భూములే మాకు జీవనాధారం

**- మా కుటుంబాలను ఆసరా కల్పించండి - భోగాపురం తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన భోగాపురం రైతులు**





**భోగాపురం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ :** మా భూములకు రక్షణ కల్పించండి, సన్న చిన్న కారు రైతుల జీవనాధారమైన ప్రతి సెంటు భూమి వ్యవసాయ రంగానికి ఎంతో విలువైందని భోగాపురం పంచాయతీకి చెందిన నాయకులు తాసిల్దార్ రవణమ్మ ముందు వేడుకున్నారు. మాకు తెలియ కుండా మా ప్రమేయం లేకుండా అధికారులు కొన్ని ప్రైవేటు సంస్థలతో వచ్చి భూముల సర్వే పేరుతో రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని ఇకపై అలాంటి పరిస్థితి లేకుండా మీరే చూడాలంటూ ఆమెకు విన్నవించుకున్నారు. మా కుటుంబాలన్నీ భూముల ఆధారంతోనే బ్రతుకుతున్నామని, అలాంటి మమ్మల్ని అలాంటి మాకు సర్వేల పేరుతో దిక్కు తోచని స్థితిలోకి మార్చొద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విమానాశ్రయ అభివృద్ధికి అప్పట్లో మా రైతుల నుంచి 900 ఎకరాలు తీసుకున్నారని, ఇప్పుడు మరల భూములను తీసుకునే ప్రయత్నం ఉంటే విరమించు కోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కొమ్మూరు సుభోషణ రావు, పడాల శ్రీనివాసరావు, బొల్లు త్రినాథ్, పల్ల రాంబాబు, మాతా నవీన్, గుండు దిలీప్, అడ్డగర్ల శ్రీనివాసరావు, అడ్డగర్ల వెంకటరావు, సంఘం అప్పలసూరి, బొల్లు గాంధి, సవరం రాంబాబు తదితర రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శతశాతం ఫలితాలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ : డిఈఓ మాణిక్యం నాయుడు



**బాడంగి, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాలను జిల్లా విద్యా శాఖాదికారి యూ మాణిక్యంనాయుడు మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఉపాధ్యా యులతో మాట్లాడుతూ పదోతరగతి 100రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం పక్కాగా తరగతులు,పరీక్షలు నిర్వహణ చేయాలనీ,అందరూ కష్టపడి చదివి రైజింగ్ స్టార్లో ఉన్న విద్యార్థులు సైనింగ్ స్టార్లుగా మారి రాబోయే పదో తరగతి పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు విద్యార్థులు సోషల్ మీడియాకు మొబైల్స్, వ్యసనాలకు దూరంగా ఉండి,సోమరితనం, బద్ధకం, క్రమశిక్షణ రాహిత్యం లేకుండా ఉంటే మనం చేసే పనిలో విజయం వరిస్తుందని తెలిపారు. సాంఘిక సంక్షేమ వసతిగృహంలో పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత పెంపు కోసం నడుస్తున్న ప్రత్యేక రెసిడెన్షియల్ ప్రోగ్రాం తరగతులను పరిశీలించారు.

ఫిబ్రవరి 3,4 తేదీలలో విజయనగరంలో జరిగిన జిల్లాస్థాయి ఆర్ట్‌డకల్చర్ ప్రోగ్రాంలో పాల్గొని ప్రతిభ చూపిన బాడంగి జడ్పీ పాఠశాల దివ్యాంగ విద్యార్థులను వారికీ శిక్షణ ఇచ్చిన ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు,సత్యన్నారాయణ సరిత,పార్ట్ టైం ఉపాధ్యాయులు పద్మ,కె.నారాయణ మూర్తిలను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ ఎంఈఓ లక్ష్మణదొర,ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు,ఉపాధ్యాయ సిబ్బంది నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలే పార్టీకి పునాది : మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ



**భోగాపురం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ :** గ్రామ కమిటీలే వైఎస్సార్సీపీకి పునాది అని నెల్లిమర్ల నియోజకవర్గ వైకాపా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఉప్పాడపేట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు సూచనల మేరకు గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీల నియామకాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసేవారికి తగిన గుర్తుంపు ఉంటుందన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని, సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సవరవల్లి సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ పట్నా తాతీయలు, నాయకులు పచ్చిపాల గురునాథ్, సుందర హరీష్, దాట్ల శ్రీనివాసరాజు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్య అన్న ప్రసాద వితరణకు 52 బియ్యం బస్తాలు వితరణ



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** సంతపేటలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించ బడుతున్న నిత్య అన్న ప్రసాద వితరణకు శ్రీ వాసవి చారిటీ గ్రూప్ 60 వేల రూపాయలు విలువ చేసే 52 బియ్యం బస్తాలు వితరణ చేసారు. మంగళవారం దేవస్థానం పాలకమండలి సభ్యులకు బియ్యం బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా చారిటీ గ్రూప్ అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలలు నుండి అమ్మవారు దర్శనం కోసం నిత్యం తరలి వచ్చే భక్తుల అన్న ప్రసాదానికి మా వంతు సహాయంగా బియ్యం అందజేసినట్లు చెప్పారు. చారిటీ గ్రూప్ గత 5 సంవత్సరంలుగా 50 కార్యక్రమంలు నిర్వహించినట్టు తెలిపారు. విద్య, వైద్యం, వివాహం కోసం ఎవరు ఇబ్బందులు పడకుండా చారిటీ గ్రూప్ అండగా నిలుస్తుందన్నారు. కార్యదర్శి డిమ్స్ రాజు మాట్లాడుతూ సభ్యుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమంలు చేయగలుగుతున్నట్లు వివరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలు, దేవాలయంల నిర్మాణం కోసం చారిటీ గ్రూప్ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సముద్రాల నాగరాజు,దేవస్థానం పాలక మండలి సభ్యులు కాపుగంటి ప్రకాష్, రవ్వా శ్రీనివాస్, కుమ్మరిగుంట శ్రీనివాసరావు, వెత్సా సత్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న శ్రీ వాసవి చారిటీ గ్రూప్ సభ్యులను అభినందిస్తూ దేవస్థానం ప్రధాన అర్చకులు మహేష్ వేద ఆశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు విజ్జపు విజయ్ కుమార్, నానాజీ, కుమార్, కృష్ణారావు, కందుల సంతోష్, మురళీ కృష్ణ, గుంపిన నారాయణరావు, బీవీపీఎస్.రామయ్య, మాటూరు మురళీ కృష్ణ, కట్టమూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా వైయస్సార్సీపి

**- నెల్లిమర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బడ్డు కొండ**



**భోగాపురం, ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్ :** కార్యకర్తలందరికీ వైఎస్సార్సీపీ అండగా నిలుస్తుందని నెల్లిమర్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. భోగాపురం మండలం నందిగాంలో వైకాపా మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన గ్రామ కమిటీ సమావేశానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్య కర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కార్యకర్తలకు ఉన్న గౌరవం ఇతర పార్టీల కార్యకర్తలకు ఉండదని కమిటీల్లో స్థానం సంపాదించుకున్న వారు పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గరే మురళీమోహన్ పంచాయతీ అభివృద్ధిని జాతీయస్థాయిలో తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఇటువంటి సమయంలో ఎన్నో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చిపాల గురునాథ్, సుందర హరీష్, దాట్ల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు, కుళాయి పన్నులు వసూలు వేగవంతం చేయాలి

**- సమీక్ష సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**



**బొబ్బిలి, ఫిబ్రవరి 10: మేజర్ న్యూస్ :** పట్టణంలో ఇళ్ళ పన్నులు, కుళాయి పన్నులు వసూలు వేగవంతం చేయాలని సంబంధించిన సచివాలయం సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఇంజనీరింగ్ అధికారులు, అన్ని సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, ఎమినిటీ సెక్రటరీలు, రెవెన్యూ విభాగపు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘ ఆర్థిక పురోగతిలో భాగంగా పట్టణ పరిధిలో ఉన్న అండర్ అసెస్మెంట్స్ మరియు అన్ అసెస్మెంట్లను గుర్తించి వాటి టార్గెట్స్ ప్రకారం వెంటనే పన్నులు విధించాలని తెలియజేశారు. మరియు వాటర్ టెక్స్ కలెక్షన్ ప్రాపర్టీ టెక్స్ కలెక్షన్ తక్కువుగా ఉన్నందున వసూళ్లు మెరుగుపరిచే విధంగా పని చెసి పట్టణ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా రెవెన్యూ సిబ్బందికి అడ్మిన్ సెక్రటరీ వారికి ఆదేశించారు. వార్డు ఎమినిటీ సెక్రటరీ వారు ప్రతి రోజు వార్డు లో పర్యవేక్షించాలని, టెండర్ ప్రపోజ్‌లో ఉన్న వర్క్సును త్వరితగతంగా టెండర్స్ పిలిచి వాటిని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారుల వారికి ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ వారు మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ , రెవెన్యూ విభాగం వారు వార్డు ఎమినిటీ సెక్రటరీలు, వార్డు అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## లోకేష్ దృష్టికి భోగాపురం రైతుల సమస్యలు

**ఐటీ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కర్రోతు బంగారాజు**



**భోగాపురం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల, ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి భోగాపురం రైతుల సమస్యలను ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు తీసుకెళ్లారు. ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా మంత్రి లోకేష్ ను నేరుగా కలిసిన బంగారు రాజు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజక వర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, భోగాపురం, ముంజేరు గ్రామాల రైతుల భూముల సమస్యలపై ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, రైతుల తరఫున తక్షణ పరిష్కారం కోసం విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో స్పందించే మంత్రి నారా లోకేష్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బంగారాజు తెలియజేసారు.

# మూడవ వారం కూడా పోలమాంబ దర్శనానికి పోటెత్తిన భక్తజనం

– కిక్కిరిసిన చదురు గుడి, వనం గుడి క్యూలైన్లు – గోముఖి వంతెన వరకు సాగిన క్యూ లైన్లు

– మండుటెండను సైతం లెక్క చేయకుండా " అమ్మ "దర్శనానికి నిరీక్షణ – వనం గుడి వేప చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన భక్తజనం






**మక్కువ, ఫిబ్రవరి 10, (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, శంబర గ్రామ ప్రజలకు కొంగుబంగారం శ్రీ పోలమాంబ అమ్మవారి మూడవ మంగళవారం శంబర గ్రామంలో ఘనంగా జరిగింది. మూడవ మంగళవారం పురస్కరించుకొని వేలాది మంది భక్తులు శ్రీ పోలమాంబ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుచుకున్నారు. తెల్లవారు జాము నుండి ఇతర జిల్లాలు, మండలాలు నుండి వేలాధిమంది భక్తులు శంబర గ్రామానికి చేరుకున్నారు. భక్తులతో శంబర గ్రామం జనసంద్రమైంది. చదురు గుడి నుండి వనం గుడి వరకు వేళ్లే రహదారి రద్దీగా మారాయి. భక్తులతో చదురు గుడి, వనం క్యూ లైన్లు కిక్కిరిశాయి. చదురు గుడి క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు మండుటెండలో నిరీక్షించాల్సి వచ్చింది. చదురు గుడి వద్ద అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులతో క్యూ లైన్లు నిండిపోవడంతో గోముఖీ వంతెన వరకు క్యూ కట్టారు. పవిత్ర గోముఖీ నదిలో భక్తులు స్నానమాచరించి శ్రీ పోలవం అమ్మవారిని దర్శించుకున్నారు. వనం గుడి వద్ద గల వేప చెట్టుకు భక్తులు దీప, దూప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు ఆచరించారు. భక్తులు రెడ్డి ని దృష్టిలో ఉంచుకొని సాలూరు సిఐ రామకృష్ణ, మక్కువ ఎస్ఐ ఎం వెంకటరమణ తమ సిబ్బందితో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. మూడవ మంగళవారాన్ని పరిష్కరించుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అధికార సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. తాగు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

## మండలంలో పర్యటించిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు



**సీతానగరం ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో పిఆర్ టియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయ సంఘా వ్యవస్థాపకులు వేదు ల సూర్యనారాయణ మాస్టారిని వారి స్వగృహం వారి ఇంటి వద్ద ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పిఆర్ టియు సభ్యులతో కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రివర్స్ పిఆర్సి ని సరిచేయాలనీ కొత్త పిఆర్సి ని ప్రకటించాలని. 2003 డిఎస్సీ వారికీ పాత పింఛను వర్తింపు కు మార్గం సుగమము అయిందని టిఈ టి. పిఆర్సి. ఐఆర్ ఇతర ఆర్థిక అంశాలు, ఉమ్మడి సర్వీస్ రూల్స్, పదవీవిరమణ రోజే అన్ని ఆర్థిక బకాయిలు వచ్చే విధముగా ప్రయత్నిస్తానని పై విషయాలను త్వరలో జరగబోతున్న శాసన మండలి సమావేశం లో లేవనేత్తుతానని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు మన్యం అధ్యక్షులు వాలేటి తవిటి నాయుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంట శశి కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భోగి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు డి. రామారావు, మండలం బాధ్యులు అప్పడుదొరా, జి. శంకరరావు, ఐ. సత్యం, వెలమల సురేష్, జి. రాజారావు, పి. రామకృష్ణ తో పాటు పలువురు ఉపాధ్యాయులు. పిఆర్టియు నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# నాగూరులో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

– గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష – నాగూరులో విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు

– పాత స్తంభాలు తొలగించి కొత్తవి ఏర్పాటు సర్పంచ్




గరుగుబిల్లి, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్:మండల పరిధిలోని నాగూరు గ్రామంలో విద్యుత్తు శాఖకు సంబంధించిన సమస్య పరిష్కారంకు సంబంధించి గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష ఇటీవల విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన మీదట సమ స్య పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.గ్రామ పంచాయ తీ పరిధిలోని బొత్స వీధిలో గతంలో వేసిన విద్యుత్ స్తంభం మరమ్మతు లకు గురవడంతో ప్రస్తుతం ఉన్న విద్యుత్ స్తంభమును తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీషతో పాటు,శ్రీచంద్ర శేఖర స్వామి ఆలయ మాజీ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి కూర్మినాయుడుతో పాటు, బొత్స అప్పలనాయుడు మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనివాసనాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు గ్రామం లోని బొత్స వీధిలో విద్యుత్ సమస్య పరిష్కారంలో భాగంగా పాత స్తంభమును తొలగించి కొత్త స్తంభమును ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యను పరిష్కరించేం దుకు చర్యలు చేపట్టడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని సర్పంచ్ శిరీష పేర్కొన్నారు. ప్రస్తుతం పాత స్తంభాలను తొలగించి కొత్త స్తంభమును ఏర్పా టు చేయడంతో ప్రజలకు ఇబ్బం దులు తొలగాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని సర్పంచ్ కేతిరెడ్డి శిరీష వెల్లడించారు.

## లైఫ్ స్కిల్స్‌పై అవగాహన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ శక్తి టీం ఆధ్వర్యంలో, పాలకొండ టౌన్, పెదకాపువీధి హైస్కూల్ బాలబాలికలకు శక్తి యాప్, బాల్య వివాహాలు మరియు లైఫ్ స్కిల్స్ గురించి అవగాహన కల్పించడమైనది. ఈ పరీక్షల సమయంలో విద్యార్థులుసమయాన్ని సద్వినియోగం చేసుకొని ఒత్తిడి కి గురికాకుండా ఉండాలని చెబుతూ, విద్యార్థినిలు మారకుద్రవ్యాలు కు, సోషల్ మీడియాకు, , దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ శక్తి టీం సభ్యులైన ఏఎస్ఐ ఝాన్సీ భాయి, హెడ్ కానిస్టేబుల్ ప్రకృతాంబ , కానిస్టేబుల్స్ ఏ. రాము , త్రినాధ్, శోభారాణి పాల్గొన్నారు.

కేంద్ర కార్మిక సంఘాల పోరాటానికి

## నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ మద్దతు




**పాలకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 12వ తేదీ గురువారం నిర్వహించనున్న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలకు ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పాలకొండ డిపో శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రవాణా రంగ సిబ్బంది సమస్యలు, కార్మిక చట్టాల మార్పుల వల్ల ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, విద్యుత్ బస్సుల ప్రైవేటీకరణ వల్ల సంస్థకు జరిగే నష్టాలను నివారించాలని కోరుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మన్యం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీకే రావు, కే శంకర్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి వావిలపల్లి రాజేష్ మాట్లాడుతూ నిరసనలో భాగంగా 12వ తేదీ ఉదయం విధులకు హాజరయ్యే ప్రతి సభ్యుడు ఎర్ర బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలియజేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డీజీ రావు, వై నిలయ, పిఎల్ రావు, ఎం.సుబ్బారావు, బి.రమణ, ఎంఆర్ మూర్తి పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ




**సీతానగరం ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్) :** ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్లు, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల తహసీల్దార్ కార్యాలయం నుండి హడ్కో కాలనీ, పెదబోగిల, బుడ్డిపేట, సుంకరవీధి, దేవర వీధి, మెట్టు వీధి, మార్కెట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అలంబిస్తున్న ఆర్థిక విధానాలు కార్మిక వర్గానికి, రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం చేకూర్చేవిగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.. లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మికుల యొక్క పోరాడే హక్కులను కాల రాస్తున్నారని, గ్రామీణ పేద ప్రజలకి ఎంతో ఉపశమనంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కొత్తగా జి వి బి రాంజీ పథకాన్ని ప్రవేశ పెట్టారని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఇస్తున్న నిధులల్లో కోత విధించారని,ఇంతవరకు 90 శాతం విధులను ఇస్తున్న,కేంద్రప్రభుత్వం ఇప్పుడు 60% కుదించిందని, దీనివలన రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు వెచ్చించాల్సిన పరిస్థితి ఉన్నదని అన్నారు. ఈ మార్పుల వలన గ్రామీణ ఉపాధి హామీ పథకం స్ఫూర్తి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఇటీవల అమెరికా, యూరప్ దేశాలతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాల వలన భారతదేశ వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతింటుందని ఆ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు! దేశ ఆర్థిక వ్యవస్థకు ఇంత నష్టం చేకూర్చే విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా దానిని బలపరచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు? కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు మేలు చేసేందుకే పాలన సాగిస్తున్నాయి తప్ప సామాన్యులకు మేలు చేసేందుకు విధానాల రూపొందించటం లేదని, కావున ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని అందులో భాగంగానే ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ,భారత్ బంద్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజల పాల్గొనాలని, ఈ విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసన తెలపాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, మండల కార్యదర్శి గవర వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు,బోగిల పాపయ్య, రైతు సంఘం నాయుకులు రెడ్డి లక్షుం నాయడు, బల్ల నారాయణ స్వామి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణ మూర్తి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్, రాము, ఆర్, సింహాచలం,గ్రీన్ అంబాసిడర్ సంఘం జిల్లా కన్వీనర్ జలుమూరి గౌరు, జె, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జెడి శీలం పార్వతీపురం రాక...!

**కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పర్యటన నేపథ్యం**
**కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు**




**పార్వతీపురం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కేంద్రమంత్రి జెడి శీలం, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వేగి వెంకటేష్, జనరల్ సెక్రటరీ జీవి త్రినాధరావు (మహేష్) తదితరులు బుధవారం పార్వతీపురం రానున్నారని కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు తెలిపారు. మంగళవారం పార్వతీపురం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కోలా కిరణ్ కుమార్, సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, గొర్లి ధనుంజయ తదితరులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం కుట్రతో తొలగించిందన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర రాష్ట్రంలో చేపట్టారన్నారు. ఆయాత్రను పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా నిర్వహించేందుకుగాను తగు ఏర్పాట్లు చేసేందుకు గాను జెడి శీలం తన బృందంతో ఈ పర్యటనకు వస్తున్నారని తెలిపారు. ఉదయం 10 గంటలకు రైతు బజార్ సమీపంలోని పెన్షనర్స్ భవనంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అనం తరం జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమా వేశాన్ని నిర్వహిస్తారన్నారు. కాబట్టి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన కోఆర్డినేటర్లు, ఆయా విభాగాలకు చెందిన చైర్మన్లు, ఇతర నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలి

**- పంచాయతీరాజ్ డీఈ అప్పారావు**



**సామభద్రపురం, ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఉపాధిహామి పథకంలో అసంపూర్తగా ఉన్న పనులు వెంటనే పూర్తిచేయాలని పంచాయతీరాజ్ డీఈ అప్పారావు తెలిపారు. మండల అభివృద్ధి కార్యాల యంలో మంగళవారం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్, ఫీల్డ్ అసిసెంట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పం చాయతీల్లో అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 350 పనులు అసంపూర్తగా ఉన్నట్టు గుర్తించామని, ఉపాధిహామిలో 1700 పనులు అసం పూర్తిగా ఉన్నట్టు గుర్తించామన్నారు. మండల అభివృద్ధి అధికారి ఎం.రత్నం మాట్లాడుతూ 700 కుటుంబాలకు వంద రోజుల పని కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మార్చి నెలాఖరులోగా ఈ పనులు పూర్తిచేస్తామని అన్నారు. మండలంలో 2వేల 500 మంది వేతనదారులు ఉపాధి పనులకు వస్తున్నారని తెలిపారు. గత కొన్ని నెలలుగా పనులు కల్పించని పాతరేగ, జన్నివలస గ్రామాల్లో కూడా కొత్తగా పనులు మంజూరు చేసి వేతనదారులకు ఉపాధి కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి పథకం ఏపీవో గొలగాని త్రినా ధరావు, హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ పాల్గొన్నారు.

# శ్రీఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రికి ఏర్పాట్లు

**- అంపోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు - శివ్వాంలో మహా శివరాత్రికి ఏర్పాట్లు**
**- శివరాత్రి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శివ్వాం గ్రామం పవిత్ర నాగావళి నది ఒడ్డున ఉన్న శ్రీఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భముగా ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు శ్రీఉమా రామలింగేశ్వర స్వామి త్రిరాత్రి మహోత్సవములతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. ఈమేరకు 15వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భం గా ఉదయం 5 గంటల నుండి ప్రాతః కాలార్చనలు, నిత్యార్చనలు, అభి షేకములు, పంచామృతాభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు శ్రీను వాసశర్మ, అంపోలు జగన్నాథశాస్త్రిలు తెలిపారు.

అదే విధంగా అదే రోజు సాయంకాలం 5:45 నిమిషా లకు శ్రీఉమా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవమును అంగరంగ వైభవంగా నిర్వహించను న్నామన్నారు. రాత్రి 9 గంటల నుండి లింగోద్భవ కాలంలో స్వామివారి లింగోద్భావ అభిషేకంలు కార్య క్రమం జరుగుతుందన్నారు. 16వ తేదీన ఉదయం నిత్యార్చనలు రుద్రాభిషేకములు పంచామృత,ఏక వారాభిషేకములతో పాటు సాయం కాలం సహస్ర కలశ ఘటాభిషేకం కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు అంపోలు శ్రీనివాసశర్మ పేర్కొన్నా రు. 17వ తేదీన ఉదయం కాలార్చ నలు నిత్యార్చనలు, పీఠార్చనలు, నిత్యార్చనలు,అభిషేకంలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరిం చాలని కోరారు. మహాశివరాత్రి సందర్భంగా సాంస్కృతిక కార్యక్ర మాలను ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మరమ్మతులకు గురైన బోరు బావుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం

**- బాధ్యతారాహిత్యంగా బోరు మెకానిక్ లు విధులు - వస్తే వారంకు ఒకసారి లేదా పది రోజులకు ఒకసారి విధులకు**
**- ఎవరు ఏమీ అనరు అన్న ధీమాతో నచ్చినప్పుడు విధులకు - మూమెంట్ రిజిస్టర్ పెట్టక పోవడంలో ఆంతర్యమేమిటి**
**- పట్టించుకోని ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** తమకు ఎవరు ఏమి చేస్తారన్న ధీమాతో గరుగుబిల్లి మండల బోర్ మెకానిక్‌లు వస్తే వారంకు ఒక సారి లేదా పది రోజులకు ఒకసారి విధులకు హాజరవుతున్నారు. బోర్ మెకానిక్‌లు నచ్చినప్పుడు విధులకు హాజరవుతున్నప్పటికీ ఇటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అటు మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి కనీసం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినబడుతున్నాయి. దీంతో పలు గ్రామాల్లో మంచినీటి బోరు బావులు మరమ్మతులకు గురైన సమయంలో ఒకటికి పది సార్లు చెపితే తప్ప మరమ్మత్తులు చేసేందుకు బోర్ మెకానిక్ లు రావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సుంకి బస్ స్టాప్ వద్ద బోరు బావులు మరమ్మతులకు గురై దాదాపు రెండు సంవత్సరాలు పై బడుతున్నప్పటికీ తమకేమీ పట్ట నట్లు వ్యవహరిస్తున్నారంటే బోరు మెకానిక్ లు విధులు ఎలా నిర్వహి స్తున్నారో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని పేర్కొంటున్నారు. మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయముకు అతి సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంచినీటి బోరుబావి మరమ్మతుల గురై సంవత్సరాలు తరబడుతున్న ప్పటికీ నేటి వరకు పట్టించుకోకపో వడం విడ్డూరం. బోరు మెకానిక్ లు మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంకు వచ్చిన అనంతరం ఏ గ్రామంకు వెళుతున్నాము అనే విషయమును మూమెంట్ రిజిస్టర్ (కదలికల నమోదు పుస్తకం)లో సంతకం చేసి విధులకు వెళ్లాల్సి ఉంది. అయినప్పటికీ బోర్ మెకానిక్ లకు సంబంధించి మూమెంట్ రిజిస్టర్ పెట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. బోర్ మెకానిక్ లు విధులకు సక్ర మంగా హాజరు కానప్పటికీ చక్కగా జీతాలను మాత్రం చెల్లిస్తున్నారు. ఇటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అటు మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి విధులకు ఎందుకు హాజరు కావడం లేదని బోర్ మెకానిక్‌లను అడిగిన దాఖ లాలు లేవు. దీంతో ప్రస్తుతం ఉన్న ఇద్దరు బోర్ మెకానిక్‌లు తమ విధులకు డుమ్మా కొడుతున్నారు. బోర్ మెకానిక్ లు విధులకు డుమ్మా కొడుతున్నప్పటికీ మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి కనీసం పట్టించుకోవడం లేదు. బోరు మెకానిక్ లు విధులు నిర్వహిస్తు న్నారా లేదా అనే విషయం తెలుసు కోకుండా విధులకు హాజరవుతున్న ట్టు ధ్రువీకరణ పత్రం అందజేస్తుండ టంతో నెలవారి చక్కగా జీతాలు అందుకుంటున్నారు. నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న బోర్ మెకా నిక్ లపై పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. పక్క మండలాల్లో పనిచేస్తున్న బోరు మెకానిక్ లు విధులకు సక్రమంగా హాజరవుతున్నప్పటికీ గరుగుబిల్లి మండలంలో బోర్ మెకానిక్‌లు విధులకు సక్రమంగా ఎందుకు హాజరుకావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. బోర్ మెకానిక్ లు పనితీరుపై త్వరలో జరగనున్న మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో బోర్ మెకానిక్‌ల పనితీరును పర్యవేక్షించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారిని నిలదీయనున్నామని ఒక ప్రజాప్రతినిధి తెలిపారు. బోర్ మెకానిక్ లు సక్రమంగా విధులకు హాజరు కానప్పుడు విధి నిర్వహణ ధ్రువీకరణ పత్రం ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎలా ఇస్తున్నారని సంబంధిత ప్రజా ప్రతినిధి పేర్కొన్నారు.

# గ్రామాలలో చెత్త సేకరణను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ



**సీతానగరం ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ :** మండలంలోని బక్కుపేట తామరకండి. గెడ్డలప్పి గ్రామపంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణ డిప్యూటీ ఎంపీడీవో కేకే కుమార్ వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లే బుట్టల ద్వారా చెత్త సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలన్నారు అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చెసి ఎరువులు తయారుచేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నరు మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్‌లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు అలాగే సచివాలయాలని సందర్శించి సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్నులపై ప్రత్యేక దృష్టి సాధించాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు. గ్రామ పెద్దలు, క్రాస్ మిత్రులు పాల్గొన్నారు.

# ఆక్రమణలతో బోరున విలపిస్తున్న భైరసాగరం

- 19 ఎకరాల చెరువు నేడు ఆక్రమలతో గర్భమే మిగిలింది - చెముడు రోడ్డంతా భైరసాగరం ఆక్రమణలతో రాకపోకలకు ఇబ్బందులే!

- ప్రధాన రహదారిలో దక్షిణానికి భైరసాగరం, పడమర కి ఆర్ అండ్ బి స్థలాల కబ్జా - ఆర్ అండ్ బి శాఖ కోట్ల రూపాయల స్థలాలు కబ్జా అవుతున్న పట్టించుకునే నాధుడే కరువాయే.!

- ఆర్ అండ్ బి శాఖ ఉందా.? ఎత్తేసారా అన్న సందేహంలో ప్రజానీకం - మక్కువ ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమణలపై లోకాయుక్త ను ఆశ్రయించేందుకు ప్రజా సంఘాల నాయకులు సన్నిద్ధం.!

- ప్రధాన రహదారిలో దక్షిణ 30, ఉత్తరానికి 50 ఆట.! - నిర్లక్ష్యంవహిస్తున్న ఆర్ అండ్ బి శాఖ మూల్యం చెల్లించకతప్పదంటు హెచ్చరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు..



**మక్కువ, ఫిబ్రవరి 10, (మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గ పరిధిలో గల మక్కువ మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు, కబ్జాలతో మూడు పువ్వులు ఆరుకాయలుగా విరజిల్లుతుంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే.! పార్టీ జెండా మోస్తూ ఎంచక్కా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. మండల కేంద్రమైన మక్కువలో దాదాపుగా ప్రభుత్వ స్థలాలు అన్ని ఆక్రణలకు గురైపోయినట్టే.! మక్కువ నడి బొడ్డులో సుమారు 20 ఎకరాల విస్తరణలో గల భైరవ సాగరం చెరువు కూడా ఆక్రమణ దార్ల కబ్జాకు గురై కన్నీరు పెడుతుంది.! మక్కువ నాలుగు రోడ్ల జంక్షన్ లో పడమర వైపులో, దక్షిణ దిక్కులో నిర్మించిన సువిశాలమైన భవనాలన్నీ అటు భైరసాగరం , ఇటు ఆర్ అండ్ బి స్థలంలో అడ్డు ఆపు లేకుండా బడా బాబులు భవనాలు నిర్మించేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వారి వారి నిర్మాణాలు కాపాడుకునేందుకు అధికార పార్టీ నాయకులను ప్రసన్నమవుతున్నారు.

అటు భైరసాగం, ఇటు రోడ్లు భవనాల శాఖ స్థలాల్లో అడ్డగోలుగా నిర్మించడం భవనాలను కాపాడుకు నేందుకు ఆక్రమణదారులు మల్లుగుల్లాలు పడుతున్నారు. కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసిన బడా బాబులు అడ్డగోలుగా భవనాలు నిర్మించిన సంగతి తెలిసినప్పటికీ.? ఓట్ల రాజకీయాలు నడపడం మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. కబ్జాదారులు తమ అక్రమ నిర్మాణాలను కాపాడుకునేందుకు నేడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులను అడుగులకు మడుగులెత్తుతున్నారు. గత ప్రభుత్వం హాయాంలో కూడా ఇదే పరిస్థితి దాపించినప్పుడు, అప్పటి వైసిపి నాయకుల చుట్టూ ఇదే విధంగా ప్రదక్షిణ చేశారు. ఇది వారి కొత్త కాదు. అయినప్పటికీ ప్రభుత్వ స్థలాలను నిర్భయంగా ఆక్రమణ చేసి కోట్ల రూపాయలు విలువచేసే భవనాలు నిర్మించిన దగా కోరు వ్యాపారులపై ఓట్ల కోసం రాజకీయాలు చేయడం సమంజసం కాదని పలువురు ఆక్షేపిస్తున్నారు.

ఆక్రమణ దారులు రాజకీయ నాయకులను ప్రలోభాలకు పెట్టడం వారి కొత్త ఏమి కాదు.! ఏదిఏమైనాప్పటికీ.. ప్రభుత్వ స్థలాలను ఆక్రమంలను చేసిన దగా కోరు పెత్తందార్ల ఆగడాలను పార్టీలకతీతంగా నిరోధించాల్సిన సమయం ఆసన్నమైంది. సోమవారం రాత్రి మక్కువ కు చెందిన ఒక వైద్యుని ఇంట్లో సదరు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ దారులంతా, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్టు ఆ పార్టీ వేగులు అందించిన సమాచారం. ఈ సమావేశంలో ఏది ఏమైనా.. దక్షిణానాకి 40 అడుగులు, ఉత్తరానికి 40 అడుగులకు మాత్రమే నోటీసులు ఇవ్వాలని తమ సెల్ ఫోను లౌడ్ స్పీకర్ ఓపెన్ చేసి స్థానిక తహాశీల్దార్ వారికి ఆదేశాలు జారీ చేసినట్టు అదే పార్టీ వర్గీల అందించిన సమాచారం. ఏది ఏమైనా.. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన బడా బాబులను సమర్ధించడం సమంజసం కాదని అదే పార్టీ చెందిన పలువురు విమర్శిస్తున్నారు.



# ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలి





**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు పారదర్శకత, నిబద్ధతతో పనిచేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ బి బాలస్వామి దిశా నిర్దేశం చేశారు. మంగళవారం సాయంత్రం నగర పాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బాధ్యతగా పని చేయాలన్నారు. సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. నగర ప్రజలకు ఇబ్బందులు లేకుండా, విమర్శలకు తావు లేకుండా సంపూర్ణ సేవలు అందించాలన్నారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు,ఈఈ పిఎస్ వివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణపై దృష్టి సారించండి

**భోగాపురం మండల ప్రత్యేకాధికారి ఎన్.వెంకటేశ్వరరావు**



**భోగాపురం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు సచివాలయాలను మండల ప్రత్యేక అధికారి ఎన్. వెంకటేశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సవరవిల్లి, రావాడ, కౌలువాడ, ఏ.రావివలస సచివాలయాలను పరిశీలించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఎంతవరకు పూర్తి చేశారన్న విషయాలను కార్యదర్శులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి విధులు సక్రమంగా నిర్వహించడంతో పాటు గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు వంటి సౌకర్యాలపై దృష్టి సాధించాలని సూచించారు. ఆయన వెంట ఏవో ఏవి కామేశ్వరరావు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇళ్ళను పూర్తి చేయాలి : మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు



**భోగాపురం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలో సిమ్మపేట వద్ద హౌసింగ్ లేఔట్స్ సందర్శించి అక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ళను త్వరితగతిని పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎన్.వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఉగాది నాటికి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయవలసిందిగా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు మండలంలో ఎన్ని గృహాలు మంజూరయ్యాయి. పూర్తయినవి ఎన్ని, ఇంకా నిర్మాణంలో ఉండి వివిధ దశల్లో కట్టుకోవాల్సిన వాటి వివరాలను హౌసింగ్ ఏఈ వర్మ ను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో సమావేశమై తక్షణమే నిర్మాణాలు పూర్తి చేయించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు.

## 100 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ చేసిన శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్



**కొత్తవలస ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ :** మండలంలోని మంగళ పాలెం గ్రామంలో గల శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్ట్ అదటి సిఎస్ఆర్ విభాగం ప్రతినిధులు ఎమ్మెస్ అండ్ సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు విజయశ్రీ ఉప్పలపాటి క్యాన్సర్ ఆసుపత్రి సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. విశాఖపట్నం పోర్ట్ సుమారు 100 మంది పైగా దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు చెవిటి మిషన్లో వాకర్సు వీల్ చైర్స్ ట్రై సైకిళ్లు కాళీ పర్స్ తదితరు ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు అలాగే 70 మంది దివ్యాంగులకు పెన్షన్లు కూడా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఫణీంద్ర ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఉపాధ్యాయుడిపై విచారణ

**- డిప్యూటీ డీఈవో కె.మోహనరావు**



రామభద్రపురం, ఫిబ్రవరి 10 (మేజర్.న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్టు ఆరోపణలు రావడంతో అతనిపై నిష్పక్షపాతంగా మంగళవారం విచారణ జరిపినట్టు డిప్యూటీ డీఈవో కె.మోహనరావు తెలిపారు. మంగళవారం విద్యార్థినిలతో అసభ్యకర చేష్టలు అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వెలువడిన వార్తకు స్పందించిన జిల్లా అధికారులు డిప్యూటీ డీఈవో, ఎంఈవోలను విచారణకు పంపారు. ఈ సందర్భంగా వారు క్లాసూంలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థినిలను ప్రశ్నించారు. అలాగే ఎన్నాళ్ల నుంచి ఈ ఉపాధ్యాయుడు మీతో ఈ విధంగా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ప్రశ్నించారు. ఒక్కొక్క విద్యార్థినికి వైట్ పేపర్ అందించి తమ అభిప్రాయాలను నిర్భయంగా అందులో రాసివ్వాలని కోరారు. అలాగే ఆరోజు ఫిర్యాదు చేయడానికి పాఠశాలకు వచ్చిన విద్యార్థిని తండ్రితో కూడా మాట్లాడారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడ తో కూడా దీనిపై కూలంకుషంగా చర్చించారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రాథమిక విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని డిప్యూటీ డీఈవో మోహనరావు తెలిపారు.

## సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎస్బిఐ బ్యాంక్ వితరణ



**సీతానగరం ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ పెదభోగిలి బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వచ్చే రోగుల సదుపాయం కొరకు ఐరన్ చైర్స్ 3. రోగులను తీసుకు వెళ్లేందుకు ఒక స్ట్రక్చర్. పేషెంట్లకు బెడ్ షీట్ పరుపులు. బీపీ మిషన్లో పంపిణీ చేశారు ఈ సందర్భంగా మేనేజర్ గిరిధర్ మాట్లాడుతూ తమ బ్యాంకు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా రోగులకు అవసర మైన వాటిని ఇవ్వడం జరిగిందని అలాగే సేవా కార్యక్రమాలు బ్యాంకు ద్వారా ఎప్పుడు ముందే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పి.ఉషారాణి పి.పావని, సిహెచ్ వెంకటరమణ, యుడిసి మురళి, హెచ్సి భవాని వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కలమట రాజకీయ వారసుడు సాగర్

**– కుమారుని పుట్టిన రోజు వేడుకల్లో ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే కలమట – అభిమానుల మధ్య ప్రకటించిన వెంకటరమణ**



**కొత్తూరు, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ తన రాజకీయ వారసుడుగా ప్రకటించిన రాష్ట్ర పార్టీ కార్యదర్శి కలమట సాగర్ కు పూర్తి మద్దత్తు ఉంటుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ అన్నారు. కొత్తూరు మండలం నివగాం లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో సాగర్ కు చురుకైనా లక్షణాలు ఉన్నాయని అన్నారు. ప్రజలతో మమేకమై ప్రజల మధ్య ఉంటారని ఆయన అన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు విద్య , ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పించడం వలన పార్టీ అండదండలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మాట్లాడుతూ కలమట రాజకీయ వారసుడు తన కుమారుడు అని పుట్టిన రోజు వేడుకల్లో ప్రకటించారు. సాగర్ కు తన పూర్తి మద్దత్తు ఉంటుందని కలమట వెంకటరమణ స్పష్టం చేశారు. కలమట వంశానికి రాష్ట్ర మరియు జిల్లా రాజకీయాల్లో ఒక స్థానం ఉందని , అదేవిధంగా తన తండ్రి మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు కలమట మోహనరావు కు తనకు ఎటువంటి సహాయ సహకారాలు ఇచ్చారో అదేవిధం గా తన కుమారునికి మీ సహాకారాలు అందించి ఆశీర్వదించాలని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. పుట్టిన రోజు వేడుకలకు నియోజకవర్గం లో చాలా మందికి ఆహ్వానాలు అందలేదని, ఆహ్వానిస్తే తాముకూడ కార్యక్రమానికి వెళ్ళేవారమణి పలువురు చర్చించుకోవడం గమనార్హం.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

**– రెవిన్యూ సదస్సులో వంశధార నిర్వాసితులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత**



**కొత్తూరు, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** వంశధార నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నిర్వాసితులు ఇప్పె ప్రశాంత్, కోయిలాపు సంజీవ రావు తో సహా పలువురు నిర్వాసితులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అధ్యక్షతన జరిగిన రెవిన్యూ సదస్సులో వినతి పత్రం అందజేశారు. చాలా రోజులు నుండి నిర్వాసితుల రెవిన్యూ సమస్యల తో ఎదుర్కొంటున్నారని, కూటమి ప్రభుత్వం శాశ్వతం గా పరిష్కరించాలని వారు ఎమ్మెల్యే ను కోరారు. వంశధార మిగులు భూములు రీ సర్వే మరియు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు రిజిస్ట్రేషన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఆర్డీఓ కృష్ణమూర్తి కి నిర్వాసితులు కోరారు. నిర్వాసిత గ్రామాల్లో మిగులు భూములు రీ సర్వే చేయిస్తామని ఆర్డీఓ కఫిష్ణమూర్తి, ఎమ్మెల్యే గోవిందరావు వారికి హామీ ఇచ్చారు. రెవిన్యూ సదస్సు కు టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి తో సహా మెలియాపుట్టి, యల్ యన్ పేట, పాతపట్నం హిరమండలం, కొత్తూరు తహసీల్దార్ లు పాల్గొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో హిరమండలం జడ్పిటిసి పొగిరి బుచ్చిబాబు, కొత్తూరు మండల బిసి సెల్ అధ్యక్షులు కోయిలాపు సంజీవరావు, పెదకోట ఆదినారాయణ, సర్పంచ్ అదపాక శంకరరావు, బర్రె గోవిందరావు, డొక్క ఆనందరావు బర్రి నాగరాజు తదితరులు హరయ్యారు.

## గొందివలసలో దుస్తులు పంపిణీ



**అరకులోయ, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలోని గొందివలస గ్రామ గిరిజనులకు మానవ హక్కుల నేర నిరోధక సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కమ్మిడి. కృష్ణకుమారి దుస్తులు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన గిరిజన మహిళలు, పురుషులు,పిల్లలకు బట్టలు పంపిణీ చేసి ఆమె ఆదుకున్నారు. బట్ట కట్టలేని పరిస్థితుల్లో ఉన్న గిరిజనులకు కమ్మిడి. కృష్ణ కుమారి తన వంతు సాయం చేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఉపాధ్యక్షుడు కె.సింహాచలం పాల్గొన్నారు.

## ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ..



నరసన్నపేట ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు మంగళవారం బొరిగి వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నారాయణ పాఠశాల నిర్వహిస్తున్న ఎఫ్ఏ 4 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహణలో ఉపాధ్యాయులు పాటించవలసిన నియమ నిబంధనల గురించి తెలియజేశారు. 10వ తరగతి విద్యార్థులు అవగాహనతో అధిక మార్కులు పొందే విధంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలు నిర్వహణలో రాజీ పడవద్దని, వార్షిక పరీక్షల వలె కఠిన నిబంధనలతో పరీక్షలు నిర్వహించాలని ఎంఈఓ సూచించారు.

## పార్టీ కొరకు మీ పని తీరు భేష్...

**– బగ్గు అర్చనకు చంద్రబాబు కితాబ్..**



**నరసన్నపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఢిల్లీలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే తో పాటు నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు అర్చన ఉద్దేశించి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తనకు నివేదికలు అందుతున్నాయని, మీలాంటి యువత రాజకీయాల వైపు రావడం అభినందించదగ్గ విషయమని, కీప్ ఇట్ అప్ అంటూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కొరకు మీరు పని చేస్తున్న విధానం ఇలాగే కొనసాగించాలని చంద్రబాబు అన్నారు.

## ప్రజా ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి

**– బలగం మెట్టు ప్రాంతంలో వైద్య శిబిరం – వైద్య సేవలు అందించినమెడికల్, కిమ్స్ వైద్య బృందం – వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** సామాన్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీకాకుళం నగరం బలగ మెట్టు జంక్షన్ వద్ద కాన్సెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ ఆధ్వర్యంలో మెడికవర్, కిమ్స్ వైద్యులచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, పెద్ద ఎత్తున వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజారోగ్యానికి కృ కృషి చేసినమని, ప్రజలు వైద్య శిబిరాన్ని వినియోగించుకొని వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మేరకు మెరుగైన చికిత్సలకు కూడా కృషి చేస్తున్నామని, పేర్కొన్నారు. క్యాన్సర్ ముందస్తు పరీక్షలు, కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు, రక్త పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు , తదితర వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని, నిర్వాహకులను,, వైద్యులను, వైద్య సిబ్బందిని అభినందించారు. కూటమి నాయకులు, తెదేపా సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో మిగులు సీట్లు ప్రవేశానికి దరఖాస్తులు




**ఆమదాలవలస, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశానికి ఖాళీగా ఉన్న మిగులు సీట్లు భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి రత్నకుమారి మంగళవారం తెలిపారు. 5వ తరగతి ప్రవేశానికి 40 సీట్లు, ఇంటర్మీడియట్ ఎంపీసీ 40 సీట్లు, బైపీసీ 40 సీట్లు, 6,7,8 తరగతులకు మిగిలిన సీట్లు ప్రవేశ పరీక్షకు మార్చి 4 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలైన అక్కు పల్లి బాలురు 40 సీట్లు, అంపోలు బాలురు 80 సీట్లు, టెక్కలి బాలికలు 80 సీట్లు, కోటబొమ్మాలి బాలురు 40 సీట్లు, సంతబొమ్మాలి బాలురు 40 సీట్లు, పలాస బాలికలు 40 సీట్లు, పాతపట్నం బాలికలు 40 సీట్లు, పొందూరు బాలురు 40 సీట్లు, శ్రీకాకుళం బాలికల 40 సీట్లు, నరసన్నపేట బాలురు 40 సీట్లు ఐదవ తరగతి ప్రవేశానికి సీట్లు ఉన్నాయన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి 6,7,8 తరగతుల ప్రవేశానికి ఖాళీ సీట్లు ఉన్నాయన్నారు. అర్హత గల అభ్యర్థులు వెంటనే ఆన్లైన్లో మార్చి 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఆయా గురుకుల పాఠశాలలో సంప్రదించాలన్నారు.

## మడుతూరులో ఘనంగా నూకాంబికా పండుగ



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం మడుతూరు గ్రామంలో నూకాంబిక అమ్మవారి పండగ గ్రామస్తులంతా ఘనంగా నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుండాలు సమర్పించారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు గ్రామం అంతా విద్యుత్ దీపాలంకరణ, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోటూరు సంజీవ్ ఎంపీటీసీ సభ్యుడు శనివాడ జువ్వాల నాయుడు ఉప సర్పంచ్ చిన్ని గోవిందు ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి తెలుగుదేశం పార్టీ నాయకులు శనివాడ ఆనందరావు బలిరెడ్డి శ్రీనివాసరావు మలపరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తాడి తరలింపు పై మరోసారి అసెంబ్లీలో ప్రస్తావిస్తా

**– పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**



**పరవాడ, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** తాడి గ్రామాన్ని తరలింపు చేయాలంటూ మంగళవారం తాడి అఖిలపక్ష నాయకులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును పెందుర్తి లోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన ఏ హామీని మర్చిపోలేదని ఇందులో భాగంగా గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో తాడి తరలింపు ప్రస్తావన చేశానని, అదేవిధంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మొట్టమొదటిసారి విశాఖపట్నం వచ్చిన సందర్భంగా అధికారులకు ఈ తాడి గ్రామ తరలింపు విషయంపై ఆదేశాలు కూడా ఇచ్చారని అన్నారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసిన ప్రతిసారి ఫార్మా కాలుష్యంతో తాడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ, గ్రామ తరలింపు ఆవశ్యకత గురించి తెలియజేస్తూ ఉన్నానని, దీనికి ఆయన కూడా సానుకూలంగా ఉన్నారని అన్నారు. రేపటి నుంచి నెల రోజులు పాటు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మరొక్కసారి తాడి తరలింపు విషయం ప్రస్తావించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపాయింట్మెంట్ తీసుకొని తాడి గ్రామస్తులను ఆయన వద్దకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. తప్పనిసరిగా తాడి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడి గ్రామానికి సంబంధించిన అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల సంతతి పెరగకుండా చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** వీధి కుక్కలు పెరగకుండా చేపడుతున్న చర్యలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక 82 వార్డు, సుశీకరమెట్ట జంక్షన్ లో గల యానిమల్ బర్త్ సెంటర్ లో కుక్కలకు చేస్తున్న స్టెరిలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజేషన్, వాటికి కల్పిస్తున్న వసతి, అందిస్తున్న ఆహారం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె. చక్రవర్తి, పశుసంవర్ధక శాఖ, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక, ప్రజా సమస్యల పరిష్కరానికై ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు ట్రేడ్ యూనియన్ సంపూర్ణ మద్దతు

**– వైఎస్ఆర్‌టియు సి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు**

**: చోడిపిల్ల అప్పారావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్:** కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్‌ను, రద్దు చెయ్యాలని, రైతు,కార్మిక సంఘాలు 12వ తేది న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు ట్రేడ్ యూనియన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. 2025 నవంబర్ 21 నుంచి ఈ నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందని, ఇవి కార్యరూపం దాలిస్తే 90శాతంగా ఉన్న సామాన్య ప్రజల, కార్మికుల, ప్రభుత్వ ఉద్యోగుల కొనుగోలు శక్తిని బలహీనపరుస్తుందన్నారు. దీని ప్రభావం అసంఘటిత కార్మికులు,చిరు వ్యాపారాలపై తీవ్రంగా ఉంటుందని, ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికమాంద్యం దానికి తోడు అమెరికా విధించిన సుంకాలు,నోట్ల రద్దు,జిఎస్టీ భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇటువంటి క్లిష్ట సమయంలో కార్మికులకు, ఉద్యోగులకు, రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం అదాని, అంబానీ వంటి బడా కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం 4 లేబర్ కొడ్లను తీసుకురావం,పని గంటలు పెంచడం, ప్రతిష్టాత్మక విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగ సంస్థల ప్రేవేటికరణ దిశగా అడుగులు వేయడం సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుందన్నారు. పై చర్యలన్ని అంతిమంగా దేశీయ మార్కెట్ ని బలహీనపరిచి, స్థానిక వ్యాపారాలను కుదేలు చేస్తుందని, అనకాపల్లి జిల్లా గ్రామీణ ప్రజలు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు చేసే సమ్మె పోరాటానికి కలిసిరావాలని, స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని కోరారు.

## జగ్గన్నపేట రైతులతో సమావేశమైన

**– అనకాపల్లి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం జగ్గన్నపేట గ్రామంలో రైతులతో సమాసమైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే రామ సదాశివరావు జగ్గన్న పేట రైతు నాయకులు మల్ల అదే శ్వరరావు బుజ్జి, సర్పంచ్ దొడ్డి కృష్ణ ,ఆడారి వెంకటి, అప్పారావుకి, దొడ్డి పరదేశి నాయకుడు, డి రమణ అప్పారావు మాట్లాడుతూ జగ్గన్న పేటలో 250 పాస్ పుస్తకాల్లో తప్పులను నమోదయ్యాయని , అందరికీ భూములు తక్కువ నమోదు చేశారని వందల సంవత్సరాల నుండి దున్నుతున్న భూముల్ని ఈ నాం సర్వీస్ ఈ నామ పేరు మీద పాసుబుక్కులో నమోదు చేశారని దీనివల్ల రైతులు ఆవేదన చెందుతున్నారని ఈ ప్రభుత్వం క్షేత్ర స్థాయికి వచ్చి సర్వే చేసి తప్పులు సరిదిద్దాలని సర్వీస్ ఇనామ్ భూములు కూడా పూర్తి హక్కులు దకలు పడేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెరువుపల్లి గ్రౌండ్లో ఎస్ టి పి ప్లాంట్ వద్దంటూ గ్రామస్థుల ఆందోళన

**– ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధి నుంచి తెరువుపల్లి గ్రామాన్ని తొలగించాలి – తిరిగి గ్రామ పంచాయితీలో కలపాలని కలెక్టరు వినతి**

**అచ్చుతాపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని తెరువుపల్లి గ్రామం (వార్డు-3) ను మున్సిపాలిటీ పరిధి నుంచి తొలగించి తిరిగి గ్రామ పంచాయితీలో కలపాలని తెరువుపల్లి గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ గారికి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చినప్పటి నుంచి గ్రామానికి తగిన మౌలిక సదుపాయాలు అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు పెరిగినా త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు కూడా సరిగా లేవని తెలిపారు. గతంలో గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న సమయంలో గ్రామాభివృద్ధి పనులు మెరుగ్గా జరిగేవని వారు పేర్కొన్నారు. అదేవిధంగా తెరువుపల్లి గ్రౌండ్లో ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య, పర్యావరణ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్పష్టం చేస్తూ, ఆ ప్రణాళికను వెంటనే విరమించుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల ఏకాభిప్రాయం మేరకు తెరువుపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీ పరిధి నుంచి తొలగించి తిరిగి గ్రామ పంచాయితీలో కలపాలని, ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుని తక్షణమే నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.





# డిసిసిబిలో చోరీయత్నం కేసులో వ్యక్తి అరెస్టు

**– విలేకరుల సమావేశంలో పోలీసులు వెల్లడి**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా సహకార బ్యాంకు (డీసీసీబీ)లో జరిగిన చోరీయత్నం కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. సీసీ కెమెరా దృశ్యాలను ఆధారంగా చేసుకుని నాలుగు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసినట్లు కె. కోటపాడు ఇంచార్జ్ సీఐ పి. అప్పలరాజు వెల్లడించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 6న అర్ధరాత్రి సమయంలో ఇరిగేషన్ బంగ్లా సమీపంలోని బ్యాంకు వెనుక ప్రహరీ గోడ దాటి లోపలికి ప్రవేశించిన నిందితుడు, తన వద్ద ఉన్న ఐరన్ రాడ్‌తో కిటికీ గ్రిల్ తొలగించి బ్యాంకులోకి చొరబడ్డాడన్నారు. సీసీ కెమెరాలో తన ముఖం రికార్డు అవుతుందని గమనించి స్వెటర్‌తో కప్పుకున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. లోపల నగదు దొరకకపోవడంతో లాకర్‌ను తెరవడానికి యత్నించి విఫలమై అదే మార్గం ద్వారా పరారైనట్లు పోలీసులు తెలిపారు. బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అనకాపల్లి డీఎస్పీ ఆదేశాలపై సీఐ అప్పలరాజు ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిందన్నారు. మంగళవారం ఉదయం శారద నది బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా సీసీ ఫుటేజ్‌లో కనిపించిన యువకుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారన్నారు. అనంతగిరి మండలం పినకోట పంచాయతీ వెలగలపాడు చెందిన పంది ప్రభాస్ (20)గా గుర్తించారు. రద్దీ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్న బ్యాంకులో జరిగిన చోరీయత్నాన్ని కొద్ది రోజుల్లోనే ఛేదించినందుకు సంబంధిత సీఐలు, ఎస్ఐ సిబ్బందిని డీఎస్పీ శ్రావణి అభినందించారు. మండలంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకులు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. నిందితుడు ప్రభాస్ తక్షణమే చోడవరం కోర్టుకు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. విలేకరుల సమావేశంలో సీసీఎస్ సీఐ సీఐ కె. అప్పలనాయుడు, ఎస్ఐ వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

# నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

**– రెవెన్యూ అధికారులపై చర్యకు ఎమ్మెల్యే డిమాండ్ – గిరిజన చట్టాలను రెవెన్యూ అధికారులు భక్షిస్తారా? – ఉన్నతాధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటో!**




**అరకులోయ, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలం, పద్మాపురం మేజర్ పంచాయతీ,ఎండపల్లివలస గ్రామంలో గిరిజనేతరులకు రెవెన్యూశాఖ అధికారులు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడంపై అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గ కేంద్రం అరకులోయలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ ఎండపల్లి వలస గ్రామంలో ఎండపల్లి కన్నం నాయుడు కుమారుడు ఎండపల్లి ఆదిత్యకు అరకులోయ రెవెన్యూ అధికారులు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడం చట్ట విరుద్ధమన్నారు.ఓ గిరిజనేతర కుటుంబానికి రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ జరిపించకుండా,గ్రామ సభలు నిర్వహించకుండా ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం ఏ విధంగా మంజూరు చేశారని ఆయన ప్రశ్నించారు.అరకులోయ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి స్థానికులు కావడం వలన గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులకు అక్రమంగా కుల పత్రాలు మంజూరు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.అరకులోయ తహసిల్దార్ స్థానికులైన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి వద్ద దమ్మీగా మారిపోయి వారు చెప్పినట్టుగా తల ఊపుతూ తప్పుడు ధృవీకరణ పత్రాలు మంజూరు చేస్తున్నారని ఆయన తెలిపారు.తప్పుడు కుల ధృవీకరణ పత్రాల మంజూరుపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దృష్టికి ఇదివరకే తీసుకువెళ్లినప్పటికీ ఇంతవరకు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. గిరిజన హక్కులు,చట్టాలను సంరక్షించవలసిన రెవెన్యూ అధికారులే కంచే చేను మేసిన చందంగా గిరిజన చట్టాలను భక్షిస్తూ వారి హక్కులను కాలరాస్తుండడం అత్యంత విచారకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అరకులోయ మండలంలో ఒడిస్సా,ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వలసదారులకు, గిరిజనేతరులకు రెవెన్యూ అధికారులు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి ఉన్నారని, నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు సంఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టవలసిన అవసరం ఉందన్నారు.ఎండపల్లివలస గ్రామంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్,గ్రామ రెవెన్యూ అధికారి ఎండపల్లి ఆదిత్య తండ్రి కన్నం నాయుడు కుటుంబం నుండి భారీ మొత్తంలో ఆమ్యామ్యాలు స్వీకరించి మంజూరు చేశారని శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం ఆరోపించారు. గిరిజనేతరులను గిరిజనులుగా చిత్రీకరించి నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం నేరమని తెలిసినప్పటికీ డబ్బు ఆశతో గిరిజనులకు అన్యాయం చేస్తుండడం బాధాకరమన్నారు. ఇప్పటికైన అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పద్మాపురం మేజర్ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి గిరిజనులందరినీ మమేకపరచి వారి అభిప్రాయాలు స్వీకరించి తప్పుడు ఎస్టీ కుల ధ్రువీకరణాలు పత్రాలు పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా తప్పుడు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసిన తహసిల్దార్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్,గ్రామ రెవెన్యూ అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో గిరిజన హక్కులు,చట్టాలను రక్షించుకోవడం కోసం ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయక తప్పదని ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం హెచ్చరించారు.తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసుకుంటూ పోతే భవిష్యత్తులో నిజమైన గిరిజనులకు భవిష్యత్తే ఉండదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు గిరిజన హక్కులు,చట్టాల రక్షణ కోసం ముందుకు రావాలని,క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి తప్పుడు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారి సర్టిఫికెట్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అరకులోయ మండల రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై తాడేపల్లి ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు శాసనసభ్యులు రేగం.మత్స్య లింగం తెలిపారు.

## అరకులోయలో కార్మికుల మోటారు బైక్ ర్యాలీ



**అరకులోయ, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఈనెల 12వ తేదీ గురువారం తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మికులు మంగళవారం మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో పాత కార్మిక చట్టాల జీవోలను కొనసాగించాలని,కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ అరకులోయ పట్టణంలో భారీగా మోటార్ బైక్ ర్యాలీ చేపట్టారు.ఈ ర్యాలీను సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు పచ్చ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులను బానిసలుగా చేస్తాయని,కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లాభం కోసం కార్మికులను పణంగా పెట్టి మోడీ ఈ నిర్ణయం తీసుకున్నారని,దీనివలన కార్మికులు తీవ్రమైన నష్టం ఎదుర్కొంటారన్నారు.పోరాడే హక్కులను సైతం కోల్పోతారని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 12న జరిగే సమ్మె దేశంలో ఉన్న 500 సంఘాలు పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, వ్యాపార వర్గాలు సమ్మెకు మద్దతు తెలపాలని ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ నాయకులు డాడి. రాజు, సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు భగత్ రామ్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిండంగి. రామారావు,రామన్న,నాని బాబు,వీఆర్ఏ సంఘం నాయకులు అప్పారావు, ఆటో యూనియన్ నాయకులు రాజు,జోషి సిఐటియు మండల నాయకులు మగ్గన్న, రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డు డైరెక్టర్‌కు సన్మానం



**నరసన్నపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఇటీవల జిల్లాలో బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డు దక్కించుకున్న క్రణం మత్తు డైరెక్టర్ కూన నితిన్ కుమార్ కు , రచయిత గంగాడ జోష్న కు సన్మానించిన మంగళవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ముఖ్య నాయకులు ఉన్నారు.

## నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవ అవగాహన కార్యక్రమం



**రణస్థలం, ఏప్రిల్ 10, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలంలో నారువ పంచాయతీ లో నారువా మరియు రెడ్డి మెంటాడా గ్రామాలలోని పాఠశాలలలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోవిద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నైస్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ విద్యార్థులు తినుబండారాలు విషయంలోనూ, వ్యక్తిగత పరిశుభ్రత లోను జాగ్రత్త వహిస్తే నులు పురుగులు రాకుండా జాగ్రత్త పడవచ్చు అని తెలియజేశారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు భారతప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రభుత్వం వారు అందించే మాత్రలు తప్పక తీసుకొని నులిపురుగులను నివారణ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు , సిబ్బంది నైస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి రవితేజ గారు, ఫీల్డ్ కోఆర్డినేటర్ కిరణ్, మోహన రావు ఫీల్డ్ సూపర్వైజర్ సాయిరామ్ ఏఎన్ఎం లు కె.సంధ్యారాణి, రాజేశ్వరి ఓ ఆర్ డబ్ల్యు నేతల విజయ పాల్గొన్నారు.

## రైతులు కిసాన్ డ్రోన్ బుక్ చేసుకోవచ్చు

**– ఏవో, సూర్య కుమారి**




**నరసన్నపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం బొరిగివలస, చిక్కాల వలస గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి సూర్య కుమారి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు యాంత్రికరణ ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు అవసరమైన సలహాలను వ్యవసాయ అధికారి రైతులకు అందజేశారు. రైతులందరూ కిసాన్ డ్రోన్లను వారి అవసరం మేరకు బుక్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఉబర్, క్యాబ్ బుక్ చేసుకున్నట్టు కిసాన్ డ్రోన్ లు కూడా బుక్ చేసుకోవచ్చు అన్నారు. ప్లే స్టోర్ లో ఉబెరిజషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ (డ్రోన్ మార్ట్ )అనే యాప్ డౌన్లోడ్ చేసుకొని డ్రోన్ బుక్ చేసుకుంటే డ్రోన్ ఆపరేటర్స్ ఆ రిక్వెస్ట్ ని అనుమతి చేస్తారని తెలియజేశారు. పంట వివరాలు, ఏమి ఏమి స్ప్రే చెయ్యాలి, గ్రామము, సమయము లాంటి విషయాలు కనుక్కొని డ్రోన్ ఆపరేటర్లు రైతులకు డ్రోన్ సరఫరా చేస్తారని, ఆ సమయానికి అవసరమైన డ్రోన్ సహాయాన్ని అందిస్తారని వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడుగా మామిడి



**జలుమూరు, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం ఇందిరా విజ్ఞాన భవన్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం, జిల్లా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడిగా మామిడి సత్యనారాయణ ను జిల్లా అధ్యక్షులు అన్నాజీ రావు ప్రపోజల్ చేయగా,మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపాని మరి కొంతమంది సభ్యులు బలపరిచారు. అనంతరం మాజీ కేంద్ర మంత్రివర్యులు శీలం, మామిడి సత్యనారాయణ జిల్లా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడుగా నియమించడం జరిగిందని తెలిపారు. సరైన వ్యక్తికి సరైన బాధ్యతలు ఇవ్వడం జరిగిందని,సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానానికి మామిడి సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## వాడ్రాపల్లిలో మహాశివరాత్రి పత్రిక ఆవిష్కరణ

**– ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**మునగపాక, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి మల్లవరం గ్రామంలో వెలసియున్న దక్షిణకాశీ విశ్వేశ్వరస్వామి గోడ పత్రికను మహా శివరాత్రి సందర్భంగా స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయకుమార్ చేతులమీదుగా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలందరూ ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు, ఉత్తరాంధ్రాకే వాడ్రపల్లి మల్లవరం శివాలయం ప్రసిద్ధి చెందిందని భక్తులందరికీ ప్రగాఢ నమ్మకం అని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్, ఆలయ ధర్మకర్త సూరిశెట్టి పరమేశ్వరరావు , కూటమి నాయకులు కొయిలాడ దశావతరం, సూరిశెట్టి శివ, కాంద్రేగుల నూకఅప్పారావు, మళ్ల మల్లయ్య నాయుడు,కాంద్రేగుల రాము,మల్ల ప్రకాష్ పాల్గొన్నారు.

## వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజుకు ఘన సన్మానం



**మునగపాక, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తిచేసుకున్న కాంద్రేగుల నూకరాజు కి బొడ్డేడ ప్రసాద్ చే సన్మానం మరియు కేక్ కటింగ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సర్పంచు పేరుకే వన్నెతెచ్చిన నూకరాజు అని ఏకధాటిగా 15 సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించి పేరు ప్రతిష్టలు సంపాదించారన్నారు, చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని బొడ్డేడ ప్రసాద్ అన్నారు జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ ఎంపీటీసీ మద్దాల వీర్ నాయుడు, మొల్లేటి శంకర్, గ్రామ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మల్ల కనుమ నాయుడు, మండల కార్యదర్శి పెతకం సెట్టి రామ్ జోగినాయుడు, మల్ల జోగి నాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు బొడ్డేడ సత్యనారాయణ రైతు భాగం అధ్యక్షులు మొల్లేటి రవి యూత్ భాగశీ అధ్యక్షులు, కోయిలాడ లక్ష్మీనారాయణ విద్యాబాగం అధ్యక్షులు, మల్ల చంద్రకళ మహిళా అధ్యక్షురాలు, షేక్ షరీఫ్ మైనారిటీ బాగా అధ్యక్షులు దిమ్మల శివ ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లా అప్పలనాయుడు పెతకం శెట్టి లీలా భాస్కర్ రావు మల్ల అప్పలనాయుడు, కాంద్రెగుల లక్ష్మణరావు, ఆడారి శివ కొంతల అప్పారావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెల్లివీధిలో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని రెల్లివీధిలో మంగళవారం రెండు సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులకు సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు మొల్లి కృష్ణమూర్తి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సుమారు రూ.15.40 లక్షలు ఉపాధి హామీ నిధులతో వీటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ పనులను త్వరగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ సత్తిబాబుకి సూచించారు. స్థానిక వడ్డది లక్ష్మణ ఇంటి నుంచి సురాతి రాములమ్మ ఇంటి వరకు, ముత్యాల అప్పలనరస ఇంటి నుంచి ఇంటి దేవుడమ్మ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొల్లి ఈశ్వరరావు, గుల్లిపల్లి మురళి, సోమిరెడ్డి పేరు నాయుడు, కొల్లి సురేష్, సబ్బవరపు మాలి బాబు,అల్లు అబద్దం, జ్యోలా, బంగారు రాజు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులకు ప్రత్యేక క్రీడా పోటీలు

**: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** రాజకీయ ఒత్తిడిలో నిరంతరం గడిపే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని, కొత్త ఉత్సాహాన్ని ఇచ్చేందుకు శాసనసభ సభ్యులు (ఎమ్మెల్యేలు), మండలి సభ్యులకు (ఎమ్మెల్సీలు) ప్రత్యేక క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ లతో కలిసి ఆయన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. గత ఏడాది తరహాలోనే ఈసారి కూడా అత్యంత వేడుకగా ఈ కార్యక్రమాలను నిర్వహించాలని స్పీకర్ అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సమావేశాల సమయంలో నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఒక రోజు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడాలలో గెలిచిన వారికి బహుమతి ప్రధానం జరగనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వారి ఆసక్తిని బట్టి పురుషులకు, మహిళలకు విడివిడిగా వివిధ క్రీడా పోటీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్‌లు అనురాధ, యార్లగడ్డ వెంకటరావు, కూన రవికుమార్, సాప్ చైర్మన్ రవినాయుడు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొని పలు సూచనలు చేశారు. త్వరలోనే ఈ క్రీడల పూర్తి షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేయనున్నారు.

## 1980 సం పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక



**మునగపాక, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో అరబుపాలెం ముసిలి తల్లి అమ్మవారి గుడి ప్రాంగణంలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు మరియు శాశ్వతకార్యక్రమాలునిర్వహించబడటం విశేషం. ఈ సంవత్సరం కార్యక్రమం గాజువాక పూర్వపు విద్యార్థులుకోయిలాడ శ్రీనివాసరావు, కోయిలాడ శంకరరావు, బొడ్డేడ వెంకట్రావు, డొక్కా రమేష్, భావ నారాయణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా భీమిశెట్టి విశ్వనాథం, అప్పారావు, వేగి సూర్యనారాయణ, రమణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు చలముభాయి, తులసి అచ్చుతరత్నము పాల్గొని ఈ సందర్భంగా స్వామి వివేకానంద మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గొల్లలపాలెంలో నిర్మాణంలో ఉన్నశ్రీమన్నారాయణ ఆశ్రమానికి రూ. 1,00,000/- ఆర్థిక సహాయం అందించిన కోయిలాడ శంకరరావు కు మెమొంటో తో శ్రీమన్నారాయణ శాలువాతో సత్కరించగ, మరికొంత సాయం అందించిన ఆడారి చిరంజీవి, తిమ్మరాజుపేట మళ్ల సోమచంద్ర నాయుడు,, బొడ్డెడ పెద వెంకట్రావు లను ఘనంగా సన్మానించారు. అలాగే పలు ఆటలు, పాటలు, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో బొద్దపు శ్రీరామమూర్తి, కాంద్రేగుల దొర ప్పనాయుడు, నక్కిన శ్రీనివాసరావులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఏటిగైరం పేటలో విశాఖ డైరీ పాల ఉత్పత్తుల కంటైనర్ తొలగింపు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం ఏటిగైరం పేట గ్రామంలో విశాఖ డైరీ భవనం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాల ఉత్పత్తుల కంటైనర్‌ను అధికారులు మంగళవారం తొలగించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ బిడజాన రామకృష్ణ ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గ్రామకంటానికి చెందిన ప్రభుత్వ స్థలాన్ని సుమారు 20 సంవత్సరాల క్రితం అప్పటి పంచాయతీ పాలక మండలి సభ్యులు పాల ఉత్పత్తిదారుల సంఘానికి గ్రామస్తుల ఉపయోగార్థం అప్పగించినట్లు స్థానికులు తెలిపారు. అయితే ఇటీవల పాము లోకేష్ అనే యువకుడు విశాఖ డైరీతో ఒప్పందం కుదుర్చుకొని పాల ఉత్పత్తుల విక్రయాల కోసం పాల సెంటర్‌లో ఒక భాగంలో రెడీమేడ్ కంటైనర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ కంటైనర్ ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారని పేర్కొంటూ గ్రామపంచాయతీ సర్పంచ్ ఫిర్యాదు చేయడంతో, గొలుగొండ తాసిల్దార్ కాకర నూకరాజు, ఆర్ అండ్ బి జెఈ ప్రసాద్, వీఆర్వో రాజుబాబు, గొలుగొండ పోలీస్ సిబ్బంది సమక్షంలో కంటైనర్‌ను తొలగించారు. ప్రభుత్వ స్థలాలపై అనధికారిక నిర్మాణాలను సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా మాత్రమే ప్రభుత్వ స్థలాలు వినియోగించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ రామకృష్ణ తెలిపారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

**– అనకాపల్లి రూరల్ పోలీస్**

**అనకాపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకరం గ్రామ పరిధిలోని ఎఫ్.సి. గోదాముల వెనుక ఉన్న కొండ ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అనకాపల్లి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి, సీఐ జి.అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వారిపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని ఎస్ఐ రవికుమార్ మంగళవారం తెలిపారు. మధ్యాహ్నం 4.00 గంటల సమయంలో గంజాయి సేవిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు తన ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి, తహసీల్దార్ ద్వారా మధ్యవర్తులను రప్పించి పోలీస్ సిబ్బంది మధ్యవర్తులతో కలిసి సాయంత్రం 5.00 గంటలకు సంఘటన స్థలంపై దాడి నిర్వహించారు. దాడి సమయంలో ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని వెంబడించి పట్టుకున్నామన్నారు. విచారణలో 1.ఉగ్గిన శేష మణికంఠ అడియాస్ మణి (వయసు 29 సంవత్సరాలు) 2.జగ్గుపల్లి జగదీశ్ (వయసు 28 సంవత్సరాలు) 3.రాజపూడి ఆదిత్య సాయి వెంకటేష్ (వయసు 29 సంవత్సరాలు)గా గుర్తించామని వారి వద్ద నుండి 20 గ్రాముల గంజాయి, 15 గ్రాముల గంజాయి, 15 గ్రాముల గంజాయి, మూడు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు, ఒక లైటర్ స్వాధీనం చేసుకున్నామన్నారు. విచారణలో నిందితులు గంజాయిని విజయరామరాజు పేట కి చెందిన యర్రంసెట్టి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. అతడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. చట్టపరమైన విధివిధానాలు పాటించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని, విచారణలో ఏ-1 పై గతంలో క్రిమినల్ కేసులు ఉన్నట్లు,శపరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు, గంజాయి సరఫరా మూలాలను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ఈసందర్భంగా హెచ్చరిస్తోందిని అన్నారు.

## శంకరంలో అనుమతుల్లేని నిర్మాణాలకు నోటీసులు జారీ

**– గృహ నిర్మాణ అనుమతులతో వాణిజ్య సముదాయాలు నిర్మాణం – జాతీయ రహదారి ఆనుకుని అక్రమ నిర్మాణం**



**అనకాపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలోని శంకరం గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకొని అనుమతుల్లేకుండా నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాలకు పంచాయతీ కార్యదర్శి సంతోషి నోటీసులు జారీ చేసారు. పంచాయతి పరిధిలో ఉన్నందున గృహ నిర్మాణం అనుమతులు తీసుకొని వాణిజ్య సముదాయం నిర్మిస్తున్నారని వచ్చన ఫిర్యాదు మేరకు జిల్లా గ్రామ పంచాయతి అధికారి సందీప్, ఎంపీడీవో ఆశాజ్యోతి ఆదేశాల మేరకు నిర్మాణాలను నిలుపుదల చేయాలని తెలియజేస్తూ నోటీసులు జారీచేశామని, వీఎంఆర్డీఏ పరిధిలోని అనుమతులు తీసుకొని పంచాయతీ కార్యాలయం నందు సమర్పించి నిర్మాణం కొనసాగించాలని ఫిబ్రవరి 5వ తేది నోటీసులో పొందుపరిచామని ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తెలియజేసారు.

## ప్రమాదాలకు ప్రమాదాలు అవకాశం ఉన్న రహదారులపై స్టాపర్లు ఏర్పాటు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఉత్తర్వుల మేరకు, నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రాజారావు, పి.ఎస్ సిబ్బంది గబ్బాడ గ్రామ యువతతో కలిసి, నర్సీపట్నం.చింతపల్లి ప్రధాన రహదారిపై గబ్బాడ గ్రామ శివారులో ఉన్న ప్రమాదాలకు లోనయ్యే ప్రాంతంలో, వాహనాల వేగాన్ని తగ్గించి, ప్రమాదాలను నివారించేందుకు రేడియం స్టిక్కర్ పోల్స్‌తో కూడిన స్టాపర్లు మరియు సాండ్ బ్యాగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్సై రాజారావు తెలిపారు. సేఫ్టీ చర్య ద్వారా రహదారిపై ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండి, ప్రమాదాలు తగ్గేలా చేయడం లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

## అనకాపల్లి జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల వినతులు



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

## ప్రమోషన్ పై వెళ్తున్న విఆర్వోలకు తహసిల్దార్ అభినందనలు



**మునగపాక, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో గత ఆరు సంవత్సరాలుగా గ్రేడ్ 2 వీఆర్వో గా పనిచేస్తున్న మునగపాక వీఆర్వో పిల్లా సురేష్, తిమ్మరాజుపేట విఆర్ఓ కాండ్రేగుల రమేష్, గత సంవత్సరం బదిలీపై వచ్చిన నాగులపల్లి విఆర్ఓ ఎస్ పూర్ణ మహేష్, నాగవరం వీఆర్వో వి యు ఎస్ నాగసాయి, గ్రేడ్ వన్ వీఆర్వోలుగా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా మంగళవారం రాత్రి మండల తహసిల్దార్ పి సత్యనారాయణ వీరికి చిరు సత్కారం అభినందన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా పి.సత్యనారాయణ మాట్లాడుతూ మునగ పాక మండలంలో పని చేసి రైతులు, ప్రజలు, మహిళలు, వృద్ధులు, దగ్గర అభిమానం, మంచి పేరు సంపాదించారొ, మీరు ఎక్కడ పని చేసినా ఇలాగే పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆర్.వి మురళీధర్ రావు, రీసెర్వడిటీ భరత్, సహచర విఆర్వోలు సిహెచ్ జయకృష్ణ, ఎం కన్నారావు, సముద్రం, రమణ, పవన్, అశోక్, రాము, నూక సూరి, దేవి, బిందు, అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు




**అనకాపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో భాగంగా ట్రాఫిక్ అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకట్ నారాయణ, ఎస్ఐ డి. శేఖరం ఆధ్వర్యంలో అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ సమీపంలో డీసీఎంఎస్ పరిసరాల్లో, ఎన్టీఆర్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న అంబులెన్స్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, అనకాపల్లి మార్కెట్‌కు వస్తున్న లారీ డ్రైవర్లు, వ్యాన్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. తమ తమ వాహనాలను అనకాపల్లి ఓల్డ్ మార్కెట్ సమీపంలో ఉన్న డీసీఎంఎస్ సైటులో మాత్రమే పార్క్ చేయాలని, రహదారులపై లేదా ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపివేయరాదని స్పష్టంగా సూచించారు. అనధికారికంగా వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ముఖ్యంగా అత్యవసర వాహనాలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని డ్రైవర్లను కోరారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అదే విదంగా అనకాపల్లి మెయిన్ రోడ్డులో వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు అనకాపల్లి ట్రాఫిక్ పి.ఎస్. ఎస్ఐ ఎస్.శేషగిరి రావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వేగంతో (స్పీడ్ డ్రైవింగ్) వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగం ప్రాణాంతకమని, ఇది వాహనదారుడితో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ సంకేతాలు, రోడ్డు నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పలువురు వాహనదారులు పాల్గొని ట్రాఫిక్ నియమాలపై అవగాహన పొందారు.

## ఆక్రమణలో ఉన్న రావికమతం మండల పరిషత్ ఆస్తులు స్వాధీనం చేసుకుంటాం

**– విశాఖ జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి**



**రావికమతం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఆక్రమణలకు గురైన మండల పరిషత్ స్థలాన్ని వివాద రహితంగా స్వాధీనం చేసుకుంటామని విశాఖపట్నం జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి తెలిపారు. కోట్లాది రూపాయల విలువైన మండలం పరిషత్ స్థలం ఆక్రమించుకొని వ్యాపార సముదాయంగా మార్చారని రావికమతం గ్రామానికి చెందిన వ్యక్తి పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మండల పరిషత్ కి చెందిన ఆక్రమిత స్థలాన్ని మంగళవారం సీఈవో పరిశీలించారు. మండల పరిషత్ కు ఆదాయ వనరుగా ఉన్న ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడంలో అధికారులు పాలకవర్గం విఫలం కావడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ స్థలం ఆక్రమించుకొని దుకాణాలు నిర్మించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న వారికి ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తకోటలో మండల పరిషత్ కు చెందిన రెండు ఎకరాల 17 సెంట్లు ఉన్న దుకాణ సముదాయానికి పది సంవత్సరాలుగా నాకు మాత్రం అద్దె వసూలు చేస్తున్నారని ఎంపీటీసీ పూడి దేవా సీఈఓ కు ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయల విలువైన ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు దుకాణాలు అద్దె పెంపుపై కూడా తగులు ఎడం తీసుకోని మండల పరిషత్ కు ఎక్కువ ఆదాయం రాబిట్ ఎందుకు అతి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రావికమతం లో చెత్త నుంచి చంపితే తయారీ కేంద్రం నిరుపయోగంగా ఉంచడానికి కారకులైన ప్రభుత్వ అధికారులు అందరపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో కొనసాగుతున్న 39 స్వచ్ఛ రథాలలో బుచ్చయ్య పేట మండలం పనితీరు బాగుందని తెలిపారు. రోజుకు 200 కిలోల పొడి చెత్త ఈ రథంలో సేకరించాలని లక్ష్యం కాగా బుచ్చయ్యపేట మండలం రథం 236 కిలోల పొడి చెత్తను సేకరిస్తుందని వివరించారు. ఈ ఏడాది 15 ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్ కలిపి 46 కోట్లు నిధులు మండల పరిషత్తులలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేస్తున్నామని చెప్పారు. రావికమతం గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డ్ కు స్థలం కేటాయింపులో అధికారులు ఘోరంగా విఫలం కావడంతో గ్రామంలో చెత్త పేరుకుపోతుందని విలేకరులు సీఈఓ దృష్టికి తీసుకెళ్లారు అతి త్వరలో డంపింగ్ యార్డ్‌కు స్థలం సమకూర్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు ఎండిఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవహక్కుల సంఘం నియోజకవర్గ కన్వీనర్‌గా పడాల గోవిందరావు



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మానవహక్కుల సంఘం చోడవరం నియోజకవర్గ కన్వీనర్ గా అయితంపూడికి చెందిన పడాల గోవిందరావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాసల కోనయ్య, ప్రత్తిపాటి సురేష్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు బివి గణేశ్ లు సంయుక్తంగా ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. మానవ హక్కులపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు.

## ఏపీ ఎన్జీజీవోస్ సిటీ సెక్రటరీగా లక్ష్మీనారాయణ

### - అందుబాటులోకి సిటీ కార్యాలయం - అసోషియేషన్ అభివృద్దికి నా వంతు కృషి చేస్తా



**అనకాపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఏపీ ఎన్జీజీవోస్ అనకాపల్లి సిటీ సెక్రటరీగా లక్ష్మినారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అనకాపల్లి సిటీ సెక్రటరీగా నన్ను కోఆప్షన్ చెయడం జరిగిందని, ఈ కోఆప్షన్ కార్యక్రమానికు ఎలక్షన్ ఆఫీసర్ గా చోడవరం అధ్యక్షులు సత్యనారాయణ, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా శ్రీనివాసరావు, అబ్సర్వర్ గా డాలినాయుడు వ్యవహరించారన్నారు. అలాగే జిల్లా ప్రధాన కేంద్రం అనకాపల్లిలో సిటీ కార్యాలయం ఏర్పాటు చేసి యూనియన్ సభ్యులందరికి అందుబాటులోకి తీసుకువస్తున్నామని, యూనియన్ అభివృద్దికినా వంతు సహాయసహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## అనకాపల్లి జేసీగా సౌర్య మాన్ పటేల్



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సౌర్య మాన్ పటేల్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ డ్రోన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2022 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సౌర్య మాన్ పటేల్ 2021 సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 281వ ర్యాంక్ సాధించారు. ఐఐటీ కాన్పూర్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన గతంలో పాడేరు సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. ఈ పోస్టుకు తొలుత మల్లవరపు సూర్య తేజను నియమించినప్పటికీ, వ్యక్తిగత కారణాల వల్ల ఆయన జాయిన్ కాలేదు. దీంతో సూర్య తేజను ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఘనంగా పరదేశి మంబ పండుగ



**పరవాడ, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** గ్రామంలో పరదేశీమాంబ అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పండుగ మహోత్సవ సందర్భంగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయం కి విచ్చేసిన సందర్భంగా పరవాడ పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు , ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరవు, మాజీ సర్పంచ్ పైల అప్పారావు, పైల రామ చంద్రరావు, మండల ప్రధాన కార్యదర్శి పైల రాధ కృష్ణ, పైల అప్పల నాయుడు, వై.సి.పి నాయకులు వర్రీ హరి, పైల సురేష్, పైల ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా బాబురావు యాదవ్

### - ప్రధాన కార్యదర్శులుగా సబ్బి, కరక



**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఇటీవల వల కశింకోటలో నిర్వహించిన అనకాపల్లి జిల్లా స్థాయి యాదవ సంక్షేమ సంఘం సమావేశంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా భరణికాన బాబురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు మిగతా జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా భరణి కాన నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శులుగా సబ్బి శ్రీనివాసరావు (యలమంచిలి), కరక సోమునాయుడు (అనకాపల్లి), కార్యనిర్వహక అధ్యక్షులుగా కురందాసు నూకరాజు (పాయకరావుపేట), గోకివాడ కోటేశ్వరరావు (చోడవరం), పల్లా తాతారావు(పెందుర్తి), మొల్లి నాగు(అనకాపల్లి), ఓమ్మి నర్సింగరావు (నర్సీపట్నం), ఉపాధ్యక్షులుగా వియ్యపు సింహాచలం( అనకాపల్లి ), కోరాడ శ్రీనివాసరావు (పెందుర్తి), కిల్లాడ దేముడు (యలమంచిలి), సారిపల్లి జోగినాయుడు (పెందుర్తి), యలమంచిలి వేణు (నర్సీపట్నం), ఓమ్మి సత్యనారాయణ (పెందుర్తి), దాలిబోయిన గోవింద (మాడుగుల), గొర్ల బాబురావు (పాయకరావుపేట), కార్య నిర్వాహక కార్యదర్శులుగా బుద్ధల రమణ(మాడుగుల), పట్నాల దేవా(యలమంచిలి), పల్లా నాగేంద్ర (పెందుర్తి), యాదాల నూకరాజు (పాయకరావుపేట), కార్యదర్శులుగా పుర్రె శ్రీనివాసరావు (యలమంచిలి), బొట్టా నాగరాజు (నర్సీపట్నం), నంబారు రమణ(పెందుర్తి), చల్లా నాయుడు(మాడుగుల), వియ్యపు అప్పారావు (చోడవరం), ఎదుర అప్పలరాజు (అనకాపల్లి), మరో 21 మంది సభ్యులుగా ఎన్నికయ్యారని అధ్యక్షుడు భరణికాన బాబురావు తెలిపారు.

## డిసిసిబి బ్యాంకుల్లో మూడంచెల విధానంలో భద్రతకు చర్యలు

### - సొసైటీలు బలోపేతానికి మరింత కృషి - డిసిసిబి చైర్మన్ కొన తాతారావు వెల్లడి



**దేవరాపల్లి, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మూడు అంచుల విధానంలో ఉమ్మడి విశాఖ జిల్లాలోని జిల్లా సహకార బ్యాంకులో భద్రత ప్రమాణాలు మెరుగుపరస్తామని డిసిసిబి చైర్మన్ కోన తాతారావు వెల్లడించారు. దేవరాపల్లి డిసిసి బ్యాంకులో చోరీ యత్నం నేపథ్యంలో బ్యాంకులో భద్రత ప్రమాణాలు పరిశీలన నిమిత్తం మంగళవారం బ్యాంకు ను ఆయన సందర్శించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అన్ని సహకార బ్యాంకుల్లో సీసీ కెమెరాలు, ప్యానిక్ బటన్స్ వంటి అధునాతన కంపెనీల నాణ్యతాపరమైన పరికరాలు ఏర్పాటు చేస్తామన్నారు. సెన్సార్ సంకేతాలు ఎనిమిది మందికి వచ్చేలా ప్రణాళిక చేస్తున్నామన్నారు. నెల రోజుల్లోగా మూడు అంచుల విధానం అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. గుమ్మడి విశాఖ జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ పంట రుణాలు 150 కోట్లు, రబీ పంట రుణాలు 88 కోట్లు రైతులకు మంజూరు చేస్తామన్నారు. లాభసాటి పంటలకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. సొసైటీ బ్యాంకుల ద్వారా మార్చి నెలాఖరు నాటికి రూ. 300 కోట్లు రుణాలు మంజూరు చేయడమే లక్ష్యన్నారు. సంవత్సరంలోపు రుణం చెల్లిస్తే రైతులకు సున్నా వడ్డీ సదుపాయం ఉంటుందన్నారు సహకార వ్యవస్థను దారిలో పెట్టేందుకు దశాబ్దాలు తరబడి పుస్తకాల ద్వారానే మంజూరు చేసే లోను ప్రక్రియను కంప్యూటరీకరణ చేయడం జరిగిందన్నారు. పిఎసిఎస్ లో పుస్తకాల ద్వారా లోన్లు మంజూరు చేసే ప్రక్రియ ఉన్నప్పుడు రూ. 53 కోట్ల మొండిబకాయలు ఉన్నాయన్నారు. పిఎసిఎస్లను బ్యాంకుల తరహాలో అభివృద్ధి చేయాలన్నదే సంకల్పం అన్నారు. గుజరాత్ కేరళ తరహాలో సొసైటీలు అభివృద్ధి చేస్తామన్నారు. డిసెంబర్ నుండి మెంబర్షిప్ తీసుకున్నా వ్యక్తి మరణిస్తే గతంలో ఉన్న 15000 రూపాయలను 50 వేలుకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే సభ్యుడికి రెండు లక్షల రూపాయలు బీమా వస్తుందన్నారు. అదనంగా మరో రెండు లక్షల రూపాయలు రుణం తీసుకున్నప్పుడే ఇన్సూరెన్స్ సొమ్మును బ్యాంక్ చెల్లించి భీమా కల్పిస్తుంది అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.3 వేల కోట్లు వ్యాపార లక్ష్యం కాగా, రూ.2715 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. ఎక్కడా లేనివిధంగా విశాఖ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు రూ.1080 కోట్లు డిపాజిట్లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం డిసిసిబి ఆప్కాబ్ తో అనుసంధానంగా గృహ, విదేశీ విద్య వంటి రుణాలు మంజూరు చేస్తుంది అన్నారు. మహిళల ఆర్థిక స్వలంబంలో భాగంగా లక్ష నుండి 20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. మహిళలకు మూడు లక్షల నుంచి రవి లక్షలు వరకు తీసుకుంటే 75 పైసలు వడ్డీతోనే రుణాలు ప్రాసెసింగ్ ఫీజులు లేకుండా డిసిసిబి లో అందుబాటులో ఉంటాయన్నారు. మొండి బకాయిలపై కాంప్రమైజింగ్ సెటిల్మెంట్ స్కీం ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మొండి బకాయిలు రాబడతామన్నారు. ప్రస్తుతం గోల్డ్ లోను 8200 గ్రాము రేటును 9,000 కు పెంచమన్నారు. మూడు రకాల వ్యవసాయ రుణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాడుగుల నియోజకవర్గంలో పరిశ్రమలు లేనందున నిరుద్యోగం ఎక్కువగా ఉన్నందున స్వయం ఉపాధి అవకాశాలపై స్టార్టప్ లోను ప్రోత్సహించేలా రుణాలను అందిస్తామన్నారు. స్వయం ఉపాధి రంగంలో యువతను ప్రోత్సహించడానికి ప్రత్యేక పథకాల అమల్లో ఉన్నాయన్నారు. స్త్రీ నిధి అభయ నిధి ద్వారా ఫిక్స్ డిపాజిట్లకు అధిక శాతం వడ్డీలు చెల్లిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాసరావు, స్థానిక మేనేజర్ కె. పూర్ణచంద్రరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్ చెల్లి బాబు, దేవరాపల్లి, కలిగొట్ల, ఎం. అలమండ పిఎసిఎస్ పూడి సత్యారావు, దొగ్గ దేముడు నాయుడు, గొర్లె గోవింద, శరఖాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోతురాజు బాబు ఉత్సవాలకు ఆర్టీసీ బస్ ట్రయిల్ రన్ సక్సెస్

### : ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు



రావికమతం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్: చీమలపాడు పంచాయతీ కళ్యాణపు లోవ పోతురాజు బాబు ఉత్సవాలకు నడిపే ఆర్టీసీ బస్ ట్రయిల్ రన్ విజయవంతం అయిందని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఈనెల15 నుంచి 17 వరకు నిర్వహించే ఉత్సవాలకు ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడం ఆనవాయితీ గా వస్తున్న విషయం తెలిసిందేనన్నారు. భక్తులు రద్దీ ఎక్కువ కావడంతో ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో బస్సులు ఇతర వాహనాలు నిలిపి వేయడంతో ఆలయం వరకు నడిచి చేరుకున్న భక్తులు దర్శనం చేసుకోకుండానే వెళ్ళిపోతున్నారని గుర్తించమన్నారు. భక్తులకు ఈ కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ఈ ఏడాది పోతురాజు బాబు ఆలయం వరకు బస్సులు వెళ్లేందుకు కొత్తగా రోడ్డు నిర్మించమన్నారు. ఈ రహదారిలో బస్సులు రాకపోకలు సాగించేందుకు ఏమైనా ఇబ్బందులు ను తెలుసుకునేందుకు ఆర్టీసీ బస్సును రప్పించి దీనిలో తాను ప్రయాణం చేసామన్నారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా విరాటంకంగా బస్సు ఆలయం వద్దకు చేరుకుందని చెప్పారు. ఈ దృష్ట్యా భక్తులు ఉత్సవాలకు తరలివచ్చి పోతురాజు బాబును దర్శించుకోవాలని కోరారు. ఉత్సవాలకు నడిపే ప్రత్యేక బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోమటి శంకర్రావు, కొత్తకోట సిఐ కోటేశ్వరరావు ఎస్సై శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ బంటు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గీతం ఫార్మశీ అధ్యాపకుడికి ప్రతిష్టాత్మక వాస్విక్ అవార్డు



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** విజ్ఞానం, సాంకేతికత ఆవిష్కరణ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన శాస్త్రవేత్తలను గౌరవించే జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక పురస్కారం "వాస్విక్ అవార్డు" గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీకి చెందిన డాక్టర్ నితిన్ యాదవ్‌కి లభించింది. బయలాజికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఆయనకు ఈ గౌరవం లభించింది. ముంబైకు చెందిన సంస్థ ప్రతి సంవత్సరం సమాజానికి ఉపయోగపడే విధంగా వినూత్న పరిశోధనలు చేసి దేశీయ అంతర్జాతీయ సవాళ్లకు దీర్ఘకాలిక పరిష్కారాలు అందిస్తున్న శాస్త్రవేత్తలను వాస్విక్ అవార్డుతో సత్కరిస్తుంది. పరిశోధనలో సామాజిక ప్రయోజనం, దీర్ఘకాలిక ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డు ప్రదానం చేస్తారు. డాక్టర్ నితిన్ యాదవ్ ప్రజారోగ్యానికి అత్యవసరమైన యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ వంటి సమస్యలపై మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ (ఎమ్‌డిఆర్) బ్యాక్టీరియాపై ప్రభావ వంతంగా పనిచేసే స్థిరీకరించిన పెప్టైడ్ ఆధారిత యాంటీ యాంటీమైక్రోబియల్ ఔషధాల అభివృద్ధిపై విశిష్ట పరిశోధనలు నిర్వహించారు. యాంటీబయాటిక్స్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువగా వాడుతూ ఉండటంతో వాటికి అలవాటు పడిన రోగకారకాలు ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారుతున్న నేపథ్యంలో ఈ రంగంలో ఆయన చేసిన పరిశోధనలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.సంప్రదాయ యాంటీబయాటిక్స్‌కు ప్రత్యామ్నాయంగా పనిచేసే కొత్త తరహ పెప్టైడ్ థెరవ్యూటిక్స్‌ను రూపకల్పన చేసి యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ సమస్యను ఎదుర్కొవడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతేకాకుండా డాక్టర్ యాదవ్ పరిశోధనలు టిష్యు ఇంజనీరింగ్, క్యాన్సర్ థెరపీ, బయోఫార్మాస్యూటికల్స్, రీజనరేటివ్ మెడిసిన్ వంటి బయాలజికల్ సైన్సెస్‌లోని పలు కీలక రంగాలలో కూడా నిర్వహిస్తున్నారు. సురక్షితమైన, సమర్ధవంతమైన క్లీనికల్ ఉపయోగానికి అనుకూలమైన వైద్య పరిస్కారాలను అభివృద్ధి చేయడం పై ఆయన దృష్టి సారించారు. డాక్టర్ నితిన్ యాదవ్‌కు అవార్డు లభించటం పట్ల విశ్వవిద్యాలయం అధికారులు అభినందనలు తెలిపారు.

## భారత్‌లో ఒప్పో కే14ఎక్స్ 5జీ ఆవిష్కరణ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** భారత్‌లో తన పాపులర్ 'కే' సిరీస్‌ను మరింత బలోపేతం చేస్తూ ఒప్పో ఇండియా సరికొత్త ఒప్పో కే14ఎక్స్ 5జీ స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించింది. పవర్, పర్ఫార్మెన్స్, స్మూత్‌నెస్‌ను ప్రధానాంశాలుగా రూపొందించిన ఈ ఫోన్ విద్యార్థులు, యువ ఉద్యోగులు, గేమర్ల అవసరాలను తీర్చనుంది. ఆకర్షణీయమైన ఐసీ బ్లూ, ప్రిజం వయొలెట్ రంగులలో లభించే ఈ ఫోన్ బ్యాంక్ ఆఫర్లతో రూ. 13,499 ప్రారంభ ధరకే అందుబాటులోకి రానుంది. ఫిబ్రవరి 16 నుంచి ఫ్లిప్‌కార్ట్, ఒప్పో ఈ-స్టోర్ ద్వారా దీని అమ్మకాలు ప్రారంభం కానున్నాయి. ఒప్పో కే14ఎక్స్ 5జీ రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది.?4జీబీ, 128జీబీ రూ. 14,999, ?6జీబీ, 128జీబీ రూ. 16,999 ధరలలో కలదు. ఇది ఐసీ బ్లూ, ప్రిజం వయొలెట్ రంగులలో లభించనుంది. దీనికి సంబంధించిన ప్రీ-బుకింగ్స్ నేటి నుంచే ప్రారంభమయ్యాయి. ఎంపిక చేసిన బ్యాంక్ ఆఫర్ల ద్వారా రూ. 1,500 తక్షణ డిస్కౌంట్, మూడు నెలల నో-కాస్ట్ ఈఎంఐ పొందే అవకాశం ఉంది. దీనివల్ల ఫోన్ ప్రారంభ ధర రూ. 13,499 (4జీబీ), రూ. 15,499 (6జీబీ) గా ఉండబోతోంది. ఈ సందర్భంగా ఒప్పో ఇండియా హెడ్ ఆఫ్ కమ్యూనికేషన్స్ గోల్డీ పట్నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో మిలియన్ల మంది వినియోగదారులు ఒప్పో కే సిరీస్‌పై నమ్మకాన్ని ఉంచారన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెడుతూ వినియోగదారుల దైనందిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వేగవంతమైన పర్ఫార్మెన్స్, నాణ్యమైన సేవల కలయికతో కే14ఎక్స్ 5జీని తీసుకువచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా ఒప్పో ఇండియా హెడ్ ఆఫ్ ఈ-కామర్స్ అంశుమాన్ భట్ మాట్లాడుతూ వినియోగదారుల నిజ జీవిత వినియోగ అవసరాలకు అనుగుణంగా బలమైన బ్యాటరీ, స్మూత్ పర్ఫార్మెన్స్‌తో ఈ ఫోన్‌ను సరసమైన ధరకే అందిస్తున్నామని పేర్కొన్నారు.

# పారిశ్రామిక సంబంధాలతో నైపుణ్యం గల మానవ వనరులు



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** గీతం గ్లోబల్ ఉమెన్స్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో నిపుణులు పరిశ్రమలతో కలసి విశ్వవిద్యాలయాలు సంయుక్త అధ్యయనాలు, కోర్సుల రూపకల్పన చేయడం ద్వారా దేశానికి నైపుణ్యం గల మానవ వనరులను అందించ వచ్చునని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా మంగళవారం జరిగిన ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ప్యూర్ అండ్ అప్లైడ్ కెమిస్ట్రీ (ఐయుపిఎసి) ఆధ్వర్యంలో నిర్వహించే గ్లోబల్ ఉమెన్స్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో నిపుణులు అభిప్రాయ పడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ఐడియేషన్ వర్క్‌షాప్‌లో వివిధ పరిశ్రమలకు చెందిన మహిళా అధికారిణులు పాల్గొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంతరామకృష్ణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంబిస్తూ భారతదేశంలో మహిళా పరిశోధకులు మరియు మహిళా పారిశ్రామిక వేత్తల సంఖ్య వేగంగా పెరుగుతోందని తెలిపారు. ఉన్నత విద్యలో పెరుగుతున్న నమోదు, స్టార్టప్ ఇండియా వంటి ప్రభుత్వ కార్యక్రమాలు, ఆవిష్కరణాధారిత వ్యాపారాలు పై దృష్టి పెరగడం ఈ వృద్ధికి కారణమని చెప్పారు. మహిళలను పరిశోధన రంగంలో ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయాలు మరియు యుజిసి వంటి సంస్థలు వయోపరిమితి సడలింపులు, ప్రసూతి సెలవులు, కెరీర్ విరామాలకు మద్దతు వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాయని దీని ద్వారా స్టెమ్ మరియు ఇతర రంగాల్లో లింగ సమతుల్యతను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. అకాడెమియా-ఇండస్ట్రీ భాగస్వామ్యాలు బలపడటం ద్వారా సిద్ధాంత జ్ఞానాన్ని వాణిజ్యరంగంలో ఉపయోగపడే సాంకేతికతలుగా మార్చడం సాధ్యమవుతుందని అలాగే నైపుణ్యవంతమైన మానవ వనరులను తీర్చిదిద్దవచ్చునని ప్రొఫెసర్ రామకృష్ణ వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిమా సునీల్ దధిచి మాట్లాడుతూ ఐయుప్యాక్ గ్లోబల్ ఉమెన్స్ బ్రేక్‌ఫాస్ట్ ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో ఐక్యరాజ్యసమితి మహిళలు మరియు బాలికల విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుందని తెలిపారు. "మెనీ వాయిసెస్ వన్‌సైన్స" అనే అంశంతో ప్రపంచ రసాయన శాస్త్ర సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ బాధ్యతాయుత రసాయన శాస్త్రానికి మార్గదర్శక సూత్రాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారస్ ల్యాబ్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సునీత దంతా, రాక్స్ ఫార్మా సీనియర్ ఎగ్జిక్యూటివ్ (హెచఆర్) ప్రీతి చింతపల్లి, డివిస్ ల్యాబోరేటరీస్ లిమిటెడ్ మేనేజర్ (క్యూసీ) డాక్టర్ కళ్యాణి లింగమనేని , గీతం కెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్, గీతం కెరీర్ గైడెన్స్ సంటర్ ఇన్‌చార్జ్ డైరక్టర్ డాక్టర్.రోజీనా మాథ్యూ, సీనియర్ అధ్యాపకులు ప్రొఫెసర్ అంజలిర్ఘూ, డాక్టర్ సూర్యకళ, డాక్టర్ బి.లక్ష్మి, అలీస్ రింకీ రాబర్ట్ తదితరులు చర్చిలల్లో పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ పరిశోధన, ఆవిష్కరణ మరియు పరిశ్రమ అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా విజ్ఞానం మరియు సాంకేతిక రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చర్చలు, ఆలోచనల మార్పిడి కోసం ఒక వేదికగా నిలిచిందన్నారు.

# రైల్వే జోన్ కార్యాలయాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలి

**● విశాఖపట్నం రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టుతో సహా పలు కీలక అంశాలపై చర్చ... ● విశాఖలో తాత్కాలిక రైల్వే జోన్ కార్యాలయాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని ప్రతిపాదన.. ● విశాఖ నుంచి హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై, విజయవాడలకు ● డిమాండ్ కు తగ్గ రైళ్లు లేవని స్పష్టం..● విశాఖ నుంచి దీర్ఘదూర ప్రయాణికుల సౌకర్యం కోసం ఈ మార్గాల్లో కొత్త వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టాలని విజ్ఞాపన.. ● కొత్తవలస , దువ్వాడ రైల్వే స్టేషన్లలో కొన్ని ఎంపిక చేసిన రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని ప్రతిపాదనలు.. ● విశాఖపట్నం మీదుగా వెళ్లే రైళ్లలో ఎమర్జెన్సీ కోటా పెంచాలని వినతి..**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** విశాఖపట్నానికి సంబంధించిన పలు కీలక రైల్వే అభివృద్ధి అంశాలపై విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ ని మంగళవారం పార్లమెంట్ కార్యాలయంలో కలిశారు...ఈ సమావేశంలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ , భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విశాఖపట్నం రైల్వే స్టేషన్ విస్తరణ అవసరాన్ని మంత్రి దృష్టికి మరోసారి తీసుకువచ్చారు. అలాగే, ప్రతిపాదిత రైల్వే జోన్ ప్రారంభ దశలో పరిపాలనా కార్యకలాపాల సౌలభ్యార్థం తాత్కాలిక రైల్వే జోన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం నుంచి హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై, విజయవాడ వంటి ప్రధాన నగరాలకు అధిక డిమాండ్ ఉన్నప్పటికీ సరిపడా రైళ్ల లేమి ఉందని మంత్రి కి వివరించారు. ఈ నేపథ్యంలో, దీర్ఘదూర ప్రయాణికుల సౌకర్యం కోసం ఈ మార్గాల్లో కొత్త వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టాలని కోరారు...అదేవిధంగా, పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య , ప్రాంతీయ అనుసంధాన అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్తవలస రైల్వేస్టేషన్ లో ప్రశాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (18463/18464), రాయగడ ఎక్స్‌ప్రెస్ (17243/17244), కొర్బా-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (18517/18518) రైళ్లకు హాల్టింగ్ కు అనుమతించాలని కోరారు..దువ్వాడ రైల్వే స్టేషన్లలోవందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు (20833/20834 మరియు 20707/20708) స్టాపేజ్ కల్పించాలన్నారు..నివల్ల విశాఖపట్నం నగరం , పరిసర ప్రాంతాల ప్రజల ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగవుతా యన్నారు..అలాగే, వైద్య, విద్యా, అత్యవసర ప్రయాణ అవసరాల దృష్ట్యా విశాఖపట్నం మీదుగా వెళ్లే రైళ్లలో ఎమర్జెన్సీ కోటా పెంచాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు...ఇంకా, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజల భద్రతను మెరుగుపరిచేలా బహుళ రైల్వే అండర్ బ్రిడ్జలు మరియు రైల్వే ఓవర్ బ్రిడ్జలు నిర్మించాలని గౌరవ మంత్రిని కోరారు.ఈ సందర్భంగా రైల్వే శాఖ మంత్రి అన్ని అంశాలను శ్రద్ధగా విని, విశాఖ కు పెరుగుతోన్న ప్రాధాన్యత దృష్ట్యా రైల్వే ప్రయాణికుల హితాన్ని దృష్టిలో ఉంచుకొని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# అఖిలపక్ష కార్మిక సంఘాల తలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి




**ఆనందపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** భీమిలి సిఐటి యు జోన్ కమిటీ ఆధ్వర్యంలో తగరపువలస భీమిలి బొడ్డపాలెం ఆనందపురం పద్మనాభం ఆటో జాత ప్రచారం ఆనందపురం మార్కెట్ మెయిన్ రోడ్డు లో ప్రచారం జరిగింది! ఈ సందర్భంగా భీమిలి జోన్ కార్యదర్శి ఎస్ అప్పల నాయుడు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి కార్మికులు సాధించుకున్న హక్కులు చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికుల్ని బానిసలుగా చేయాలని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తుందని! ఎవరు దయ దక్షిణాల మీద వచ్చిన హక్కులు కాదని కార్మికులు కష్టజీవులు పోరాడి సాధించుకున్న హక్కులు రద్దు చేయడం మార్చడం ఎవరు తరం కాదని! ఈ దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉన్నారని వారంతా రేపు సమ్మెలో పాల్గొని కార్మికుల సత్తా ఏంటో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలియజేస్తారని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు!!! ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలి! కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని! స్కీం వర్కర్లు అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత గనులుగనులు కేటాయించాలని! కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆయన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పంపాను సూర్య నారాయణ గుజ్జు నరసింహారావు మట్టా రవి అప్పల రాము సత్తిబాబు బంగారు నాయుడు సన్నాసి శివశంకర్ తదితరులు ముఠా ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం

### రూ.26 కోట్లతో నిర్మించనున్న వర్కింగ్ విమెన్స్ హాస్టల్ కు శంకుస్థాపన చేసిన గంటా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** మహిళలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శివశక్తినగర్ లో రూ. 26.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వర్కింగ్ విమెన్స్ హాస్టల్ భవనానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. దీపం – 2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు.. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున అందిస్తూ ప్రభుత్వం మహిళలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని వివరించారు. 1.46 ఎకరాల్లో అధునాతన వసతులతో నిర్మిస్తున్న హాస్టల్ భవనాన్ని నాణ్యత ప్రమాణాలతో 18 నెలల్లో గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఎస్ఏఎస్సీఐ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.172 కోట్లతో మధురవాడ సహా గాజువాక, ముడసర్లోవలో వర్కింగ్ విమెన్స్ హాస్టల్ భవనాలను నిర్మిస్తున్నట్టు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పనులు వెల్లువలా జరుగుతున్నాయని, భీమిలి నియోజకవర్గంలోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ.250 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వార్డుల నుంచి ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులను ఆమోదించాలని కమిషనర్ ను కోరారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో మధురవాడ ప్రాంతంలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ఊపిరి పోసుకుంటున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ పీవీవీ సత్యనారాయణరాజు, జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, మాన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, వాండ్రాసి అప్పలరాజు, అచ్యుతరావు, మామిడి దుర్గారావు, బోయి రమాదేవి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



### 7 వ వార్డులో రూ.3.63 కోట్లతో అభివృద్ధి పనులు

జీవీఎంసీ 7 వ వార్డు పరిధిలో రూ. 3.63 కోట్లతో ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. నగరంపాలెం ముత్యాలమ్మ ఆలయం వద్ద రూ. 50 లక్షలతో రోడ్డు.. మొగదారమ్మ కాలనీలో రూ. 50 లక్షలతో మరో రోడ్డు నిర్మిస్తున్నారు. ఆర్టీసీ కాలనీ పార్కు, కళానగర్ పార్కులకు చుట్టూ ప్రహరీ నిర్మాణంతో పాటు పార్కు లోపల వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 48 లక్షల చొప్పున ఖర్చు చేస్తున్నారు. ఎన్.జి.ఓ. కాలనీలో.. వాంబే కాలనీలో.. ఒక్కొకటి రూ. 49 లక్షలతో సీసీ డ్రెయిన్లు, కల్వర్టులను నిర్మిస్తున్నారు. మిథిలాపురి ఉడా కాలనీ, బింద్రా నగర్, కృష్ణా నగర్ లలో ఒక్కొక్కటి రూ.19 లక్షలతో డ్రెయిన్లు, కల్వర్టులు ప్రతిపాదించినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, కె. అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల రుణాలను మాఫీకి అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### • బ్యాంక్ అధికారుల వేధింపులు అరికట్టాలి




**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** 2018లో అధికారంలో ఉన్న టిడిపి చంద్రబాబు ప్రభుత్వం టిడ్కో గృహ సముదాయాలను ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లో అత్యంత దుర్భరమైన పరిస్థితిలో నివసిస్తున్న ప్రజలకు పక్కా గృహాల నిర్మాణం చేపడతామని చెప్పింది. ఆ ప్రజలు నివసిస్తున్న భూమిని లబ్ధిదారు వాటాగా పరిగణించి, ఇల్లు నిర్మిస్తుందని మొదట చెప్పింది. తర్వాత బ్యాంకుల నుండి రుణం సదుపాయం కల్పించి, అది తీర్చుకునే విధంగా చేస్తామని చెప్పింది. తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ స్కీమును మార్చింది. సింగిల్ బెడ్ రూమ్ హౌస్ కు 500 రూపాయలు మాత్రమే కట్టించుకొని ఇళ్లను ఉచితంగా నిర్మించింది. దానితో 2024 ఎన్నికల ముందు కూటమి పార్టీలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తీసుకున్న రుణాలను కూడా మాఫీ చేస్తామని ప్రకటించింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా అదే విధమైన ప్రకటనలు ఎమ్మెల్యేలు చేస్తూ వచ్చారు. కానీ రుణమాఫీ ఆచరణ రూపం దాల్చకపోవడంతో బ్యాంకులు ఇప్పుడు టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశాయి. ఇప్పుడు దాకా పేరుకుపోయిన బకాయిలను చెల్లించకపోయినట్లయితే ఆ ఇళ్ళను స్వాధీనం చేసుకుంటామని యూనియన్ బ్యాంక్ శాఖలు లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నాయి. ఒక్కొక్క లబ్ధిదారుడు 60 వేల నుండి లక్ష రూపాయలు దాకా తక్షణమే చెల్లించాల్సి ఉంటుందని బ్యాంక్ ఒత్తిడికి అధికారులు గురి చేస్తున్నారు. ఏ రోజు కారోజు కూలినాలి చేసుకుని బ్రతికే లబ్ధిదారులు బ్యాంకుల యొక్క దౌర్జన్యపూరిత వ్యవహారానికి బెంబేలెత్తి పోయి అనారోగ్యం పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సంఘాలు ఈ విషయంపై మీడియా సమావేశం నిర్వహించాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు తానిచ్చిన హామీకి అనుగుణంగా రేపటి నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు రుణమాఫీ చేస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశాయి. అలా కానీ పక్షంలో ప్రజా ఆందోళన ముందుకు వస్తే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని నాయకులు తెలియజేశారు. బ్యాంక్ అధికారుల వేధింపులను తక్షణం అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ యఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటలక్ష్మి, ఎం యన్ ఎస్ ఎస్ నగర కన్వీనర్ ఈ లక్ష్మి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామకృష్ణ, భారత నాస్తిక సమాజం విశాఖ జిల్లా కార్యదర్శి నూకరాజు, ఐ ప్ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి పి లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన ఎం ఎస్ ఎం ఇ చైర్మన్



**అనందపురం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ మరియు జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ తమ్మిరెడ్డి శివశంకర రావు గారు మరియు డి పి ఎం మోహన్ రావు ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న బి. శ్రీనివాస చక్రవర్తి మరియు వి.రామారావు పొలం ని సందర్శించడం జరిగింది ఈ పొలం లో ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో సాగు చేస్తున్న ఏటీఎం మోడల్ సాగుచేస్తున్న పలు పంటలు విధానాలని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ మరియు జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ తమ్మిరెడ్డి శివశంకర రావు మాట్లాడుతూ రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం లో పాలు పంటలు వేసి సాగు చెయ్యాడం ద్వారా రైతులకు అధిక ఆదాయం తో పాటు భూమి ఆరోగ్యం తో పాటు పురుగులు తెగుళ్ల బెడద కూడా ఉండదు అని చెప్పడం జరిగింది. ఇటువంటి పద్దతలని రైతులందరూ సాగు చెయ్యాలి అని చెప్పడం జరిగింది.ప్రకృతి వ్యవసాయం లో పండించిన పంటలు మంచి రుచి మరియు న్యూట్రిటేషన్ ఉంటుంది అని చెప్పారు.

# గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఎలక్ట్రిక్ వెహికల్ వర్క్‌షాప్



**విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:** గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ, మెఖానికల్ విద్యార్థులకు ఎఫ్ఈ ఎఫ్ ఐ మోటోక్రాఫ్ హైదరాబాద్ తో కలిసి ఎలక్ట్రికల్ వెహికల్ వర్క్‌షాప్ నిర్వహిస్తుంది. ఈ నెల 10 నుంచి 12 వరకు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎఫ్ఈ ఎఫ్ఐ మోటో క్రాఫ్ హర్షిత్ ఎలక్ట్రికల్ వెహికల్ గురించి వివిధ దశలు గురించి వివరించారు. విద్యార్థులు విటిపై తమ అభిప్రాయాలు హర్షిత్ ను అడిగారు. దానికి హర్షిత్ సమాధానాలు తెలియజేసి విద్యార్థులను అభినందించారు. గాయత్రి విద్యాపరిషత్ రుషికొండ ప్రిన్సిపల్ ఆచార్య కె.ఎస్. బోస్, ఆచార్య పి.వి. వినయ్, డైరెక్టర్ ఈఅండ్, డాక్టర్ సిహెచ్ హిమాగిరీష్, మెకానికల్ విభాగాధిపతి, మెకానికల్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

# కాపులు ఐక్యతతో ముందుకు వెళ్లాలి

### – సంకల్ప సేవా సమితి కార్యవర్గం

### ఘనంగా సంకల్ప సేవా సమితి 14 వ వార్షికోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, మేజర్‌న్యూస్:** కాపులు ఐక్యతతో ఒకరికి ఒకరు సహకరించుకొని అభివృద్ధి చెందాలని సంకల్ప సేవా సమితి కార్యవర్గ సభ్యులు తెలియజేశారు. ఈ మేరకు సంకల్ప సేవా సమితి 14వ వార్షికోత్సవ సందర్భంగా భీమిలి సమీపంలో గల ఒక రిసార్ట్ లో సంకల్ప సేవా సమితి సభ్యులు అందరూ వారి వారి కుటుంబ సభ్యులు లతో కలిపి ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. ముందుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంకల్ప సేవా సమితి 14 సంవత్సరాల క్రితం ఫౌండర్ ప్రెసిడెంట్ నూకల సీతారామాంజనేయులుగారు మరియు ఫౌండర్ కార్యదర్శి డాక్టర్ బుద్ధిరెడ్డి సత్యనారాయణ గారు మరియు కొద్దిమంది ప్రముఖులతో కలిసి స్థాపించడం జరిగిందని అన్నారు . ఈ సంస్థ ద్వారా కాపులకు అనేక సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా పేద విద్యార్థులను దత్తత తీసుకొని వారిని చదివించడం జరుగుతుందని అన్నారు. ఈ సంఘానికి ఫౌండర్ కార్యదర్శి డాక్టర్ బుద్ధిరెడ్డి సత్యనారాయణ గారు ఎమ్.వి.పి కోలని కాలనీలో 2,400 చదరపు అడుగులు గల ఒక అంతస్తును విరాళంగా ఇవ్వడం జరిగిందని, ఈ అంతస్తులో దాతలు సహకారంతో అభివృద్ధి చేసి వాడకంలోకి తీసుకురావడం జరిగిందని తద్వారా కాపు కుటుంబ సభ్యులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఈ ఆఫీసులో కలిసేందుకు ఒక చోటు కుదిరిందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మన కాపు కాపు సామాజిక వర్గ ప్రజలకు అందించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని కార్యవర్గ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతకార్యవర్గ సభ్యులు కొమ్మన శ్రీనివాస్, దాసరి సురేష్ బాబు, నార్నిశీడి మాధవరావు సమితి లైఫ్ మెంబర్స్ అంతావారి కుటుంబ సభ్యులు తో కలిపి ఆనందంగా పాల్గొన్నారు .